


## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లను అందజేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

బుధవారం 5 మార్చి 2025 | పేజీలు 8


# రంగంలోకి సిట్.. వైకాపా నేతల్లో వణుకు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

అక్రమ మార్గంలో, అధికార దాహంతో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, తటస్తుల ఓట్లు తొలగించేందుకు అప్పటి అధికార పక్షం వైసిపి చేసిన అక్రమ ఫాం-7 దరఖాస్తుల వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీఆర్ దామోదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డిఎస్పి అరవింద్‌ను సభ్యుడుగాను మరో అధికారిని సభ్యుడుగా




నియమించుకుని వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్‌కు పోలీస్ స్టేషన్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం సిఐడి డిజిపి నియంత్రణలో పని చేయనుంది. అలాగే సిట్ బృందానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని బాపట్ల జిల్లా ఎస్పీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిట్ బృందం దర్యాప్తు పురోగతిని ఈసీకి దర్యాప్తులో భాగంగా సిట్ ఎవరినైనా విచారించి, అరెస్టు చేయవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొంది.

### ఎమ్మెల్యే ఏలూరి పోరాటం

పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ మార్గంలో 24 వేలకు పైగా ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ఫాం-7 దరఖాస్తులు చేయించిన వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అర్హులైన ఓటర్లను అన్యాయంగా తొలగిస్తున్నారని సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో ఎమ్మెల్యే ఏలూరి న్యాయపోరాటానికి దిగారు. అధికార యంత్రాంగం మొత్తం అధికార పక్షానికి కొమ్ముకాస్తుందని, సాక్ష్యాలతో సహా నిరూపించి పలువురు అధికారులను సస్పెండ్ అయ్యేలా చేశారు. ఆది నుంచి స్పష్టమైన అవగాహనతో ఓటర్లను చైతన్యం చేస్తూ ఎక్కడికక్కడ


మిగతా 3లో




అక్రమ ఫాం-7 దరఖాస్తులపై విచారణకు సిట్

ప్రకాశం ఎస్పీ నేతృత్వంలో కొనసాగనున్న దర్యాప్తు

గత ప్రభుత్వంలోనూ న్యాయపోరాటం చేసిన ఏలూరి

సిట్ విచారణకు పట్టుబట్టిన ఎమ్మెల్యే ఏలూరి

ఎమ్మెల్యే ఏలూరి కృషితో సిట్ బృందం ఏర్పాటు

రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తిస్తున్న సిట్

వైకాపా కుయుక్తులను అధిగమించి ఏలూరి భారీ విజయం

అక్రమాలకు పాల్పడిన వైసిపి నేతల వెన్నులో వణుకు

# విద్యుత్తు ఛార్జీలు పెంచలేదు... పెంచబోదు

- రెండేళ్లలో రూ.15 వేల కోట్ల భారం మోపిన వైకాపా
- అయిదేళ్లలో తొమ్మిది సార్లు ఛార్జీలు పెంపు
- విద్యుత్ సంస్థల నిధుల్ని బేవరేజెస్ కార్పొరేషన్‌కు మళ్లింపు
- ఛార్జీల పెంపుపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు
- విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలను ఇప్పటి వరకు పెంచలేదు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పెంపు ఉండబోదని శాసన మండలి సాక్షిగా ప్రకటించారు. శాసన మండలిలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా గౌరవ సభ్యులు శివరామిరెడ్డి, అరుణ్ కుమార్, రవిబాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేసిన తీరును సభకు వివరించారు. తద్వారా వైసీపీ నేతలు చేస్తున్న సత్యదూరమైన ఆరోపణలను తిప్పి కొట్టారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ నాయకులకు కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చివరి రెండేళ్ల పాలనలో ప్రజలపై రూ.15,000 కోట్ల విద్యుత్ భారం మోపిందని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.8,113 కోట్లకుపైగా విద్యుత్ ఛార్జీలను పెంచి ఈఆర్సీకి పంపిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి


మిగతా 8లో


# పైలట్ ప్రాజెక్టుగా భూముల రీసర్వే

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ

22 ఏ భూములపై మంత్రివర్గం నిర్ణయం మేరకు చర్యలు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశోత్తరాల సమయంలో భూముల రీ సర్వే అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 6688 గ్రామాల్లో తప్పులు తడకగా భూముల రీ సర్వే ప్రక్రియను కొనసాగించిందన్నారు. సర్వే పూర్తయిన తర్వాత యజమానులు నుంచి వచ్చే అభ్యంతరాలను తెలిపేందుకు 60 రోజుల గడువును 21 రోజులకు కుదించిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాస్ పుస్తకాలపై, సరిహద్దు రాళ్ళ పై తన బొమ్మ వేసుకోవాలనే పిచ్చితో జగన్మోహన్‌రెడ్డి హడావిడిగా రీ సర్వే చేశారన్నారు. దీంతో భూ విస్తీర్ణానికి



సంబంధించిన సమస్యలు సరిహద్దు వివాదాలు, భూ యజమానుల పేర్లు దిద్దుబాటు, భూమి వర్గీకరణ సమస్యలు, తలెత్తడంతో యజమానులు తీవ్ర అసంతృప్తి చెందారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించిందని చెప్పారు. గ్రామసభల ద్వారా సుమారు 2,79,712 అర్జీలు వచ్చాయని తెలిపారు. గ్రామ సభల ద్వారా వచ్చిన 2,79,712 అర్జీలలో ఇప్పటివరకు 2,57,881 అర్జీలను పరిష్కరించామని తెలిపారు. మిగిలిన 21,831 అర్జీలను మార్చి 31లోగా పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు చెప్పారు. వచ్చిన అర్జీలలో భూమి విస్తీర్ణంలో ఉన్న హెచ్చు, తగ్గులకు సంబంధించి 99,216 అర్జీలు రాగా వాటిలో 89,473 అర్జీలను పరిష్కరించాం


మిగతా 3లో




## హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 8న మహిళా దినోత్సవం రోజు మార్కాపురం పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా తర్లుపాడు రోడ్‌లోని సాయిబాలాజీ స్కూల్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌ను, సభ ప్రాంగణస్థలి ఎస్వికెపి కాలేజ్ గ్రౌండ్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. పట్టణంలోని జవహర్ నగర్ క్యాంప్ కార్యాలయంలో పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి కార్యక్రమం గురించి నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ, మండల తెలుగుదేశం నాయకులు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



## మాతృమూర్తికి వందనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శివాలయం గుడి ఆవరణలో అంతర్జాతీ య మహిళా దినోత్సవం వార్షికోత్సవా లు సందర్భంగా సమాజ సేవక ఎరాలు బండ్రెడ్డి రజని మాతృమూర్తికి వందనం అనే కార్యక్రమంతో వివిధ సామాజిక వర్గాల నుంచి ఆధ్యాత్మికంగా కార్యక్రమములో ఉన్న మాతృ మూ ర్తులను ఆహ్వానించి వారికి శాలువా కప్పి సన్మానించి పండు తాంబూలం, చీర జాకెట్ ప్రధానం చేసి పాద పూజచేసి నమస్కారం చేసి వారి ఆశీస్సులు అందుకు న్నారు. మహిళలకు శుభాకాంక్షలు తెలియచేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందడుగు వేయాలని మహిళా శక్తిని తెలియచేయాలని వివరించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

## పాఠశాల కంప్యూటర్ గదికి ఏసి బహుకరించిన యడ్ల సత్యవతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏవివి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఆ పాఠశాలకు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తున్న క్రమంలో పాఠశాల కంప్యూటర్ రూమ్ కు కంప్యూటర్ భద్రత సౌకర్యం కొరకు తన సొంత నిధులతో ఏసీ ని ప్రధానం చేశారు యడ్ల సత్యవతి. పాఠశాల కరస్పాండెంట్ పులి పాక రఘురాం ఏసీని ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యవతి అమ్మ లక్ష్మీ కాంతమ్మ సత్యవతి, వారి పిల్లలు మానస, రాకేష్ మూడు తరాలు ఈ పాఠశాలలో చదువుట సంతోషదాయక మన్నారు. విద్యా విషయాలతో పాటు పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు భౌతిక వనరులు కల్పనకు ఎంతో సహక రించారని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా ఒకరి మృతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం బలిజేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బలిజేపల్లి గ్రామానికి చెందిన రైతు వేజెండ్ల పూర్ణచంద్రరావు(70)పొలంలో మొక్కజొన్న పంటకు నీరు పెట్టడానికి వెళ్ళగా సోమవారం సాయంత్రం మోటార్ పంపు షెడ్డు వద్ద మృతి చెందాడు. మృతదేహంపై చెవి దగ్గర,కంటి పైన,ముక్కు వెంట రక్త గాయాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మృతుడు పూర్ణచంద్రరావుకు ఇద్దరు కుమారులు న్నారు.పొలంలో నీళ్లు పెట్టడానికి వెళ్ళినప్పుడు కాలు జారి రాయి మీద పడి ఉంటారని ఆగాయాల వల్ల చనిపోయి ఉంటాడని లేదా ఇతర ఏమైనా కారణాలు ఉన్నాయా,అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేమూరు ఎస్ ఐ రవికృష్ణ తెలియజేశారు. మృతుని రెండో కుమారుడు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అవగాహన తరగతులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూ ల్ నందు బుధవారం ఉదయం 9 గంటల నుండి అవగాహన తరగతులు జరుగుతాయని పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి అయిన డి.చక్రపాణి,పాఠశాలలో ఉదయం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా(అవగాహన క్లాసులు) మోటివేషనల్ తీసుకోవడం జరుగుతుందని వెంకట్రావు తెలిపారు.

# పరీక్షా కేంద్రాల్లో అడిషనల్ ఎస్పీ తనిఖీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖాజీపాలెంలోని డాక్టర్ డి.ఎస్. రాజు జూనియర్ కళాశాలలను మంగళవారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా తనిఖీ చేసి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందిని తప్ప ఇతరులను అనుమతించ వద్దని అధికారులకు తెలిపారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల వద్ద అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల చుట్టుపక్కల ప్రాంతాలలో తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లను, జిరాక్స్ దుకాణాలను తెరవరాదని నిర్వాహు కలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు చందోలు ఎస్సై ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

# 'పరిశా'కు నివాళులర్పించిన తాండ్ర బృందం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: యుద్ధ విన్యాసాలలో భాగంగా రాజస్థాన్ లో జరిగిన ఫీల్డ్ ఫైరింగ్ లో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం గౌడ పాలెంకు చెందిన అమర సైనికుడు పరిశా వెంకటేశ్ యొక్క పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ దేశ రక్షణ లో ప్రాణాలు కోల్పోయి, యుద్ధ వీరునిగా భారత సైన్యం చే గుర్తింపబడిన వీర సైనికుడు వెంకటేశ్ కుటుంబ సభ్యులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలి అని కోరారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేశ్ సోదరుడు ఆర్మీ జవాన్ పరిశా గోపీకృష్ణ, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణా రావు, డి వెంకటేశ్వర్లు, కర్రి సుబ్బారావు, రుక్మధర రావు, బొలగానీ శ్రీనివాసరావు, కుంచాల బసివి రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇంజినీర్ బ్రహ్మం మృతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరుకు చెందిన కోగంటి బ్రహ్మం(ఇంజనీరు బ్రహ్మం) (70)సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య కుమార్తె ఉన్నారు. విజయవాడ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఉడా)లో సివిల్ ఇంజనీర్ గా పనిచేసిన కోగంటి రామబ్రహ్మం రైతు కుటుంబం నుంచి జన్మించారు.ఈ ప్రాంతంలో ఇంజనీర్ బ్రహ్మం గా గుర్తింపు పొందారు.ఆయన భార్య కోగంటి కరుణ గతంలో పాల కేంద్రం ప్రెసిడెంట్ గా వ ని చే శా రు. గ్రా మ వం చా య తీ సర్పంచ్ ఎన్నికల్లో కూడా పోటీ చేశారు.కోగంటి రామబ్రహ్మం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన,విజయవాడ ప్రముఖ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఇంజనీర్ బ్రహ్మం మృతి పట్ల పలువురు ప్రముఖులు ఆయన మృత దేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.

# చిరుధాన్యాల పంటల ఉత్పత్తి, నాణ్యతపై అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: జొన్నలు, సజ్జలు, రాగులు వంటి చిరు ధాన్యాలను ఆధునిక సేంద్రియ పద్ధతుల ద్వారా పండించడంలో రైతులకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ చిరు ధాన్య దిగుబడిని సాధించే రీతిగా రైతులను చైతన్యవంతం చేయడానికి హైదరాబాదులోని జాతీయ చిరుధాన్యాల ఉత్పత్తి కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడిందన్నారు. ఎక్కువ పోషక విలువలు కలిగి ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే చిరుధాన్యాల సాగు ఆధునిక సమాజానికి ఎంతో మేలును చేకూరుస్తుందని, దాని అవసరాన్ని గుర్తించి, ఆ సాగు పట్ల అవగాహన పెంపొందించేందుకు ఆసక్తి గల కొందరు రైతులను ఎంపిక చేసి ఆ సదస్సులో పాల్గొనేందుకు బాపట్ల వ్యవసాయ కళాశాల అవకాశం కల్పించిందన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో ఈ ప్రాంత రైతులు పాల్గొని చిరుధాన్యాల పంటల ఉత్పత్తి, నాణ్యతపై అవగా హన పెంచుకొన్నారన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఉత్పత్తి, తీసుకోవలసిన జాగ్రత్తలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంలోని ఆవశ్యకతను తెలియజేసేం దుకు ఈ సదస్సు దోహదపడిందన్నారు. వ్యవసాయ కళా శాల తరపున ప్రొఫెసర్ డా. లాల్ అహమ్మద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో డా.జి.వినయ్ కుమార్, డా. ఎన్. కిరణ్ కుమార్ ఈ సదస్సులో పాల్గొన్నారు అన ఆమె తెలిపారు.

# మహిళా సాధికార ఉత్సవాల్లో వక్తృత్వ పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలతో జిల్లా పోలీసు శాఖ మార్చి 1వ తేదీ నుండి మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం, మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం- వేధింపులపై మౌనాన్ని వీడడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు వాటి పరిష్కారాలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశాల పై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 8న బహుమతులు అందజేయనున్నారు.

## లైసెన్స్ హక్కుపాట వాయిదా



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ అమ్మవారి ఆలయంలో వివిధ లైసెన్సుల కొరకు మంగళవారం జరిగిన బహిరంగ వేలం పాటలో ఇతర కారణాల వల్ల పాటుదారులు ముందుకు రానందువల్ల ఈనెల 11 వ తారీకు మంగళవారం రోజున మరల రెండవ సారి పాట జరుగునని, ఈ పాటను ఈరోజు వాయిదా వేస్తున్నామని బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం గోపి, ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహ మూర్తి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో మంగళవారం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నూతన గ్రామ పార్టీ కమిటీ ఏర్పాటు చేశారు. నూతన గ్రామ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా దోవ వెంకటేశ్వరరావును నియమించారు.

## బాలిక విద్యతో సమాజంలో చైతన్యం: సిడిపిఓ



కొల్లూరు, మేజర్ న్యూస్: బాలికల విద్యతో నే సమాజంలో చైతన్యం వస్తుందని అమృ తలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ గన్నవరపు విజయలక్ష్మి అన్నారు. కేంద్రంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో సిడిపివో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పరీక్షా మెటీరియలు రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చెచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పచ్ బొజ్జా రవి కుమార్, మండల విద్యశాఖాధికారి నీల ం దేవ రాజు, పాఠశాల హెడ్ మాస్టరు కర్రా అరుణ కుమారి,పట్టణ ఆదర్శ వేది క కార్యదర్శి వై కిషోర్,అద్యక్షులు బి వి మోహన రావు,సభ్యులు ఆనందరావు,కె వేంకటేశ్వర రావు,జి.సాంబశివరావు,కె. నటరాజు,కె అప్పారావు,వెల్లటూరు గ్రామస్తులు ఉదయశ్రీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగంలోకి సిట్.. వైకాపా నేతల్లో వణుకు

**మొదటి పేజీ తరువాయి** అప్రమత్తం చేశారు. ఒక దశలో హైకోర్టును ఆశ్రయించి ప్రభుత్వంపై పోరాటం సాగించారు.

**సిట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి**

వైకాపా అధికార దాహంతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు, మోసపూరిత సమాచారంతో ఓట్లను తొలగించేలా కుట్రలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం ముందు ఉంచారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. పర్చూరు నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు కోసం గంపగుత్తగా ఫాం-7 దరఖాస్తులు చేశారని, 24 వేల ఓట్లను ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హోంమంత్రి అనిత, డిజిపిలను స్వయంగా కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫిర్యాదుతో స్పందించిన ప్రభుత్వం పర్చూరులో 24 వేల ఫాం-7 దరఖాస్తులు పెట్టడంపై సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పూర్తి విచారణాధికారాలను సిట్‌కు అప్పగించింది.

**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం**

పర్చూరు నియోజకవర్గంలో 24 వేల ఓట్లను తొలగించేందుకు అప్పటి అధికార పక్షం పెద్దలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అయితే ఎమ్మెల్యే ఏలూరి వైసీపీ ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఏలూరి పోరాటం సాగించారు. అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అధికార పక్షం చాపకింద నీరులా అధికార దాహంతో ఓట్లను తొలగిస్తుందని పేర్కొనడంతో అన్ని నియోజకవర్గాల్లో నేతలు అప్రమత్తమయ్యారు. దీంతో వైసిపి అక్రమాలకు అడ్డుకట్ట పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరి పోరాటపటిమను కొనియాడారు.

**కుట్రలను ఛేదించి అఖండ మెజారిటీ**

వైసిపి నేతల పన్నాగాన్ని పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజలందరినీ చైతన్యం చేస్తూ న్యాయపోరాటం దిశగా అడుగులు వేశారు. అక్రమ ఓట్ల తొలగింపు వ్యవహారంలో అధికార పార్టీకి తొత్తులుగా మారిన పలువురు అధికారులను సస్పెండ్ చేసే వరకు ఉద్యమించారు. ఎన్ని ఇబ్బందులు గురిచేసినా ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలతో మమేకమవుతూ ప్రజలను చైతన్యం చేయడంలో ఎమ్మెల్యే ఏలూరి సఫలీకృతులయ్యారు. ఎమ్మెల్యే ఏలూరిపై నమ్మకం విశ్వాసం... ముందుచూపు... అభివృద్ధి.. సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ఏలూరిపై చేసిన కుట్రలను తిప్పుకొట్టి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారు.

**సిటీ ఏర్పాటుతో వైసిపి నేతల వెన్నులో వణుకు**

రాష్ట్ర ప్రభుత్వం పర్చూరు నియోజకవర్గంలో ఫాం-7 దరఖాస్తుల అక్రమ వ్యవహారంపై సిట్ బృందం ఏర్పాటు చేయడంతో వైసిపి అక్రమార్కుల వెన్నులో వణుకు పుడుతుంది. ఫాం-7 దరఖాస్తులు చేసిన పలువురులో భయాందోళన మొదలైంది. అధికార మదంతో అక్రమార్కుల మాటలువిని నిజమైన ఓటర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకు దరఖాస్తులు చేశారు. త్వరలో అక్రమార్కులపై సిట్ పంజా విప్పనుంది.

# పైలట్ ప్రాజెక్టుగా భూముల రీసర్వే

**మొదటి పేజీ తరువాయి** అన్నారు. జాయింట్ ఎల్పీఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సమస్యపై 64,441 అర్జీలు రాగా అందులో 57,527 అర్జీలను పరిష్కరించామని చెప్పారు. పేర్లు మార్పు, వ్యక్తిగత వివరాలు, భూమి వర్గీకరణ వంటి రెవెన్యూ అంశాలకు సంబంధించి 1,16,055 అర్జీలు రాగా అందులో1,10,881 అర్జీలను పరిష్కరించామని చెప్పారు ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామని చెప్పారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 2025 జనవరి నుండి జూన్ నెల వరకు ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు ఇప్పటివరకు సబ్ డివిజన్ కోసం 71,337 దరఖాస్తులు రాగా 62,816 దరఖాస్తులను పరిష్కరించి నట్లు తెలిపారు. జనవరి 20 నుండి ప్రారంభించిన రీ సర్వేలో ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా బద్ధంగా రీ సర్వే చేస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్‌లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కో బ్లాక్‌కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్వో, ఒక విఆర్ఏను నియమించామన్నారు. అధికారులు ఆ బ్లాక్‌లో ఉన్న రైతులందరితో కలిసి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే చేసే ముందు రైతులందరికీ నోటీసులు ఇచ్చి రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సర్వేయర్లు ప్రతి పొలంలోకి వెళ్లి పక్కాగా సర్వే నిర్వహిస్తున్న తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసే భూముల రీ సర్వేలో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 690 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రీసర్వే పనులు సాగుతున్నట్లు తెలిపారు. చేస్తు దశల వారీగా అన్ని గ్రామాల్లో రీ సర్వేను మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. నిషేధిత భూముల జాబితా 22 ఏ 1(సి)లో పెట్టిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉపసంఘం సిఫార్సులతో నిషేధిత జాబితాలోని భూములపై తగిన నిర్ణయం తీసుకొని ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు.

## అతివేగం ప్రాణ నష్టం :ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో మంగళవారం సాయంత్రం బైకులను ఆటోలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన ప్రాణ నష్టం జరుగుతుందని హాటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించిన ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు అనంతరం ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీల ఆటో బోల్తా :ఇరువురికి గాయాలు

పంగులూరు, మేజర్ న్యూస్: శనగ కోతకు వెళుతున్న కూలీల ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికీ గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని కోటపాడు పొలాల్లో జరిగింది. ఇందులో ఇద్దరు మహిళా కూలీలకు గాయాలైనట్లు తెలిసింది. మండలంలోని బైటమంజులూరు గ్రామానికి చెందిన మహిళా కూలీలు 15 మంది ఆటోలో కోటపాడు గ్రామంలో గల శనగ పైరును కోసేందుకు బయలుదేరారు. ఆటో కోటపాడు పొలాల్లో వెళుతుండగా అనుకోకుండా బైరు గట్టుపై ఎక్కటంతో కూలీలతో కిక్కిరిసి ఉన్న ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జొన్నలగడ్డ శేషమ్మ, చక్రవరం అంజన లకు గాయాలయ్యాయి. అంజన కు ఒక చేతి గూడ జారినట్లు తెలిసింది. గాయపడిన వీరిని చిలకలూరిపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

## అగ్నాస్త్రం తయారీలో రైతులకు శిక్షణ



బల్లికురవ, మేజర్‌న్యూస్: పంటకు ఆశించే చీడపీడల నివారణకు సొంతంగా కషాయాలు తయారు చేసుకోవాలని మాస్టర్ ట్రైనర్ అప్పారావు రైతులకు తెలిపారు. మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో మంగళవారం అగ్నాస్త్రం కషాయం తయారు చేయించారు. కాండం తొలుచు పురుగు, కాయ తొలుచు పురుగు, ఆకుముడత నివారణకు అగ్నాస్త్రం తయారు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రకృతిలోని సహజ వనరులైన సేంద్రీయ పదార్థాలను ఉపయోగించి, మేలైన యాజమాన్య పద్ధతులతో సుస్థిరమైన పంటలు ఉత్పాదకతతో ఆరోగ్యవంతమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించే విధానం రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జీ కల్పన, ఐసిఆర్ పి.కొణిదెన శ్రీదేవి, రాంబాబు, నాగలక్ష్మి, అనూష, సుధారాణి, రైతులు పాల్గొన్నారు.

## మిర్చి పంటకు గిట్టుబాటు ధర రూ.20వేలు ఇవ్వాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మిర్చి పంటకు గిట్టుబాటు ధర క్వింటాకు 20 వేల రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి డిమాండ్ చేశారు. త్రిపురాంతకం మండలంలోని మిర్చి పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ బృందం పరిశీలించింది. ఈ పరిశీలన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డిరైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పొలాల్లో వున్న రైతులతో మాట్లాడారు. రైతులు వారితో మాట్లాడుతూ ఈ సంవత్సరం మిర్చి పంట అధిక దిగిబడి ఇవ్వలేదు అన్నారు. పంట అంత పురుగు ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయమన్నారు. ములిగే నక్కపై తాటికాయ పడ్డట్టు గత సంవత్సరం కంటే తక్కువ ఉండటంతో మరింత అప్పుల ఊబిలో కూరుకు పోయమని తమ గోడును వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా వీరారెడ్డి వారికి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకే ఈ పరిశీలనా కార్యక్రమం అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతుల పక్షానా రైతు సంఘం ఉద్యమిస్తుంది అని హామీ ఇచ్చారు. పండించిన పంటను ప్రభుత్వం మధ్యావర్తులు లేకుండా ప్రత్యక్షంగా కొనాలని అన్నారు. క్వింటాకు 20 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.



## త్వరలో రైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆముదాలపల్లి అన్నవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాలపై అవగాహన కలిగించారు.

త్వరలో రైతులకు వ్యవసాయ పనిముట్లు

వ్యక్తిగతంగా 50% రాయితీపై అందించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.వ్యవసాయ పనిముట్లు కావలసిన వారు తగిన ధ్రువీకరణ పత్రాలతో గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. విశిష్ట గుర్తింపు సంఖ్య ఇంకా మండలంలో 40 శాతం మంది రైతులు గుర్తింపు సంఖ్య తీసుకోవలసిన అవసరం ఉన్నది.ఇప్పటివరకు 6,190 మంది రైతులు గుర్తింపు సంఖ్య పొందారని, ఇందులో పిఎం కిసాన్ లబ్ధిదారులు 3929 మంది రైతులు ఉన్నారు.ఇంకా 4176 మంది పీఎం కిసాన్ రైతులు గుర్తింపు సంఖ్యను పొందవలసి ఉందని అలానే కందులు మద్దతు ధర 7,550/- మాత్రమే అమ్మాలని రబీలో వేసిన పంటలను ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

## జొన్న పంట కోత ప్రయోగాలు పరిశీలన



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాతాయపల్లి రెవిన్యూ పరిధిలో రైతులు సాగు చేసిన జొన్న పంట కోత ప్రయోగాలను ఏడిఈ ఈవి రమణారావు మంగళవారం పరిశీలించారు. పంట దిగుబడిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వ్యవసాయాధికారి కె.రాధ, ఏఈఓ నగేష్, విఏఏ అవినాష్, కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

## యడవల్లి, గంటవానిపల్లెల్లో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవాని పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్‌లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన మిరప, ఆముదం పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. అలాగే రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించి రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పీఎం కిసాన్ కిసాన్, అన్నదాత సుఖీభవ, మట్టి నమూనా సేకరణ, మైక్రో న్యూట్రింట్స్ పథకం గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జున రెడ్డి, ఏఈఓ చైతన్య కుమార్, విహెచ్ ఎ.సంధ్యా బాయి, రైతులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇంటర్మీడియెట్ స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మత్తుపదార్థాల జోలికి వెళ్ళరాదని, వాటికి దూరంగా ఉంటూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నిర్వహించిన 56వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యకు దూరంగా ఉన్న కాలంలోనే ఇక్కడ కళాశాల ఏర్పాటు చేసి ఎందరో నిరుపేదలకు విద్యాదానం చేసి, విద్యావంతులుగా తీర్చిదిద్దిన కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పున: నిర్మాణానికి అకుంటిత దీక్షతో కష్టపడుతున్నందున ఆయనకు మద్దతుగా విద్యార్థులంతా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కళాశాల యాజమాన్యం, సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ఎన్‌వికె ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బగళాముఖి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్



పిట్లలవానిపాలెం మేజర్‌న్యూస్ : దశమహా విద్యలలో 8వ స్థానాన్ని పొందిన స్వయంభు క్షేత్రమైన బగలాముఖి అమ్మవారి ఆలయానికి బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి సంబంధించిన ఆలయ చరిత్ర బంగారపు వస్తువులు దొరుకుట గురించి ఆలయంలో జరిగే ముఖ్య కార్యక్రమాల వివరాలు దేవస్థానం ఈవో ద్వారా తెలుసుకొన్నారు. అనంతరం కలెక్టర్ కు వేద ఆశీర్వచనము దృశ్యాలవ అమ్మవారి చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారితోపాటు బాపట్ల డివిజన్ ఆర్డిఓ పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఇ అరుణ్ కుమారి,పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఈ నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వచ్ఛ కార్పొరేషన్ ట్రాక్టర్ మంజూరు: గొట్టిపాటి లక్ష్మి



కురిచేడు, మేజర్‌న్యూస్: పంచాయతీలు పరిశుభ్రంగా ఉంచే ఉద్దేశంతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా కొన్ని గ్రామపంచాయతీలకి చెత్త ఎత్తటానికి దూరంగా తరలించడానికి ట్రాక్టర్లను మంజూరు చేసింది. దర్శి నియోజకవర్గానికి 5 గ్రామపంచాయతీలకు స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా కూటమి ప్రభుత్వ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో ట్రాక్టర్లు మంజూరు కాపాడినవి. అందులో భాగంగా కురిచేడు మండలానికి కూడా ట్రాక్టర్ ఒకటి మంజూరు కాబడింది. అందులో భాగంగా కురిచేడు మండలంలోని ఆవులు మంద గ్రామ పంచాయతీకి మంజూరైన చెత్త ఎత్తే ట్రాక్టర్లు మంగళవారం దర్శి నియోజకవర్గం టిడిపి కూటమి ప్రభుత్వం ఇన్చర్జి గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త లలిత సాగర్ చేతుల మీదుగా కురిచేడు ఎంపీడీవో కార్యాలయంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పిడతల నేములయ్య అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల ఆరోగ్యం కోసం అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టి, ప్రజా జీవితంలో ఆరోగ్యంతో అభివృద్ధిలో ప్రజలు ఎల్లప్పుడూ ముందడుగు వేయాలని ఆలోచిస్తుంటాడని అందులో భాగంగానే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ట్రాక్టర్లను స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా పంచాయితీలకి మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సతీష్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీపీ గడ్డం బాలయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్వలి, మాజీ డిసి చైర్మన్ పాపులూరి కోటి లింగయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకు లు కాశి, గొట్టిపాటి రామయ్య, నక్క కోటి వీరయ్య టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నాటుసారా స్వాధీనం, ఇద్దరు అరెస్టు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటరెడ్డి, ఎస్‌టిఎఫ్ సిఐ మంగళగిరి, సిబ్బందితో కలిసి తిమ్మాపురం గ్రామంలో దాడులు నిర్వహించి మోటార్ సైకిళ్లపై నాటు సారాయి తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 20 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే నాటు సారాయి రవాణాకు ఉపయోగిస్తున్న రెండు మోటార్ సైకిళ్ళను కూడా సీజ్ చేయడం జరిగింది. తర్వాత నాటు సారాయికి తయారీకి సిద్ధం చేసిన 260 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగినది. మరియు 270 కేజీల బెల్లం కూడా సీజ్ చేయడం జరిగింది. తదుపరి పనుకుమడుగు గ్రామములో సర్పంచ్, వీఆర్వోలతో కలిసి పనుకుమడుగు గ్రామస్తులకు నాటు సారాయిపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మిన, నిల్వ ఉంచిన ఎనిమిది సంవత్సరములు జైలు శిక్షతోపాటు ఐదు లక్షల జరిమానా విధిస్తామని మార్కాపురం, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెం కటరెడ్డి హెచ్చరించారు. బెల్లం తుమ్మ చెక్క, ఇతర హానికర రసాయనాలతో కలిపి తయారు చేసే నాటు సారాకు శాస్త్రీయంగా నియంత్రణ లేకపోవడం వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అవకాశం ఉం దన్నారు. నాటు సారా తయారు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపినారు. గ్రామంలోని పాత ముద్దాయిలకు నాటు సారాయి అమ్మిన తయారుచేసిన రవాణా చేసిన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా నాటు సారా తయా రుచేసిన అమ్మిన 9440902505కు సమాచారం అంది ంచాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన నాటు సారాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దం దుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి



దర్శి, మేజర్‌న్యూస్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఇంకా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాలాంటి మహిళా డాక్టర్లు సమాజంలో గౌరవప్రదంగా ఉన్నారన్నారు. మంగళవారం మనం డాక్టర్లను చూస్తే మహిళలే ఎక్కువమంది వైద్య వృత్తి వైపు పయనిస్తున్నారన్నారు. అదేవిధంగా సాఫ్ట్వేర్ రంగంలో ఇతర సాంకేతిక రంగాలలో మహిళలు పురుషులతో పోటీపడి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు. క్రీడలలో పీవీ సింధు వంటి అనేకమంది ప్రపంచంలో గుర్తింపు పొందారన్నారు. మన కూటమి ప్రభుత్వం కూడా మహిళల ఆర్థిక అభివృద్ధికి వారి నైపుణ్యతకు ఎంతో సహకరిస్తుంది అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ వారిని ఆర్థిక శక్తిగా ఎదిగి విధంగా కుటుంబంలో మహిళల గౌరవాన్ని పెంచేందుకు కృషి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కృషితో మహిళల అభివృద్ధికి అనేక పథకాలను ముందుకు తీసుకెళ్లగలుగుతున్నారు. వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వపరంగా అండదండగా ఉంటున్నారు. ఇలా మన కూటమి ప్రభుత్వం మహిళల భద్రత రక్షణ తోపాటు ఆర్థిక అభివృద్ధికి నైపుణ్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివరించారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు శుభాభినందనలు



బాపట్ల మేజర్ న్యూస్: పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ. బాపట్ల తెదేపా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు లోనే 82 వేల 320 ఓట్ల అఖండ మెజార్టీతో విజయం సాధించిన టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి, విద్యావేత్త, మాజీ సాంకేతిక విద్యాశాఖామాత్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ %డ% ఎన్ఆర్ఐ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు శుభాభినందనలు తెలిపారు. ఆలపాటి రాజా విజయానికి అండగా నిలిచిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. గత 6 నెలలు నుంచి పట్టభద్రుల ఓట్ల నమోదు కార్యక్రమంతో మొదలుకుని అన్ని వర్గాలు, రంగాల ప్రజలను నిత్యం కలుస్తూ, వారితో మమేకై సమస్యలు అడిగి తెలుసుకుంటూ, మరో పక్క టీడీపీ-జనసేన-బీజేపీ నేతలను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తూ, నిర్విరామంగా సాగిన చైత్ర యాత్రలో ఆలపాటి రాజా నేడు భారీ విజయంతో గెలుపొందారు అని తెలియజేశారు.ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం.ఎందుకంటే రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యం కానిది ఏదీ లేదు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం అని తెలియజేశారు.

# పంచాయతీ అధికారులను మందలించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పిట్లవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారులను కలెక్టర్ మందలించారు. పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలకు నష్టం వాటిల్లుతుంటే పట్టించుకోరా అంటూ నిలదీశారు. డంపింగ్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలంలో చెత్త వేయనివ్వడం లేదని, కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ, ఉప తహసిల్దార్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలం లేక రహదారి పక్కనే ఉన్న కాల్వలో వేయాల్సి వచ్చిందని కలెక్టర్ కి తెలిపారు. సమీపంలోని స్మశాన స్థలం, మిగిలిన ఖాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు. యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఈ మురళి కృష్ణ, ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి, తదితరులు ఉన్నారు.

# మరువలేని నేత బొల్లా మాల్యాద్రిచౌదరి: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: రాజకీయాలలో తనకంటూ ఒక స్థానం ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనగారిన వర్గాల ఆశా కిరణం సామాన్యుల గొంతుగా పిలువబడే బొల్లా మాల్యాద్రి చౌదరి (బిఎంసి) అని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో 2వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బిఎంసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బొల్లా మాల్యాద్రి చౌదరి ఆకస్మికంగా మృతి చెంది రెండేళ్ళు అయినా ఇంకా జనం గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. బిఎంసి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని వారి కుటుంబ సభ్యుడిగా ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, గోళ్ళ వెంకటేశ్వర్లు, తిరివీధి జనార్ధన్, ఎర్రి కోటిరెడ్డి, దోలా శేషాద్రి, షేక్. గౌస్ బాషా, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, గల్లా చెన్నయ్య, షేక్ ఖాజా రంతుల్లా, బద్దిపూడి మార్కు, వింజం మధుబాబు, పోక వినోద్, మండ్ల రమణయ్య, గుత్తి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ డిఎస్పీ తనిఖీ




కొనకనమిట్ల, మేజర్ న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ను దర్శి డిఎస్పి లక్ష్మీ నారాయణ మంగళవారం తనిఖీ చేశారు . వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేశారు. వివిధ రికార్డులను నిశితంగా పరిశీలించారు. మహిళా హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సూచనలు చేశారు. స్టేషన్ ఆవరణను సుందరంగా తీర్చిదిద్దడం పై సంతృప్తిని వ్యక్తం చేశారు. పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని ఎస్సై రాజ్ కుమార్‌కు సూచించారు. స్టేషన్ ఆవరణలో పోలీసులతో మాక్ డ్రిల్లు నిర్వహించారు. వీరితోపాటు పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ ఏ ఎస్ ఐ లు ఉన్నారు.

## వేడుకగా దుర్గాదేవి అమ్మవారి జాతర

పామూరు, మేజర్‌న్యూస్: శ్రీ పంచముఖి దుర్గాదేవి అమ్మవారి జాతర ఉత్సవాలు సోమవారం అనుమనిగిరి లో వేడుకగా నిర్వహించారు. మండలంలోని అనుమనగిరి వద్ద వెలిసి ఉన్న శివరామ బ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో తిరగలదిన్నె గ్రామానికి చెందిన తెలుగు దేశంపార్టీ నాయకులు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో అమ్మవారి జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారి జాతర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెబోయిన బాల బ్రహ్మయ్య పువ్వాడి వెంకటేశ్వర్లను శాలువాలతో ఘనంగా సత్కరిం చారు. పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు, కె.వెంకట రత్నం, బొట్లనాగార్జున, మల్లెబోయిన గురుబ్రహ్మం పాల్గొన్నారు.

## మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలి: ఎంఈఓ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మహిళాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని యం.ఈ.ఓ సుబ్బారావు కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా హెల్తీ ఉమెన్ హ్యాపీ ఉమెన్ ప్రోగ్రాం నిర్వహిస్తూ న్యూట్రిషన్ స్టాల్ ఏర్పాటు చేశారు. స్థానిక తల్లులందరికీ చిరుధాన్యాల ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ ఆరోగ్యంగా ఉండటంపై అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారావు, హెచ్ఎం మాధవి లత, సూపర్వైజర్ సునీత, హెల్త్ సూపర్వైజర్, జిఎంఎస్‌కె శాంతి యాక్టివ్ సూపర్వైజర్ యశోద, కార్యకర్తలు, స్థానిక తల్లులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి:ఎస్.ఐ

ముండ్లమూరు మేజర్ న్యూస్. గ్రామాల లోని ప్రజలందరు ఐక్యమాత్యంతో ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలి ముండ్లమూరు ఎస్.ఐ వై. నాగరాజు కోరారు. మండలంలోని వేంపాడు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంను ఎస్.ఐ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలు కు గొడవలు పడవద్దు అని ప్రజలు ఎస్.ఐ సూచించారు. స్థానిక రామాలయంలో పోలీస్ లు పల్లె నిద్ర చేశారు.

# బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కొనకనమిట్ల మేజర్‌న్యూస్: బ్యాంకు లింకేజీ ద్వారా సహాయక సంఘాల గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కొనకనమిట్ల యబిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం స్థానిక బ్యాంకు ఆవరణలో జరిగిన మెగా రుణమేళా కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సకాలంలో తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించే పొదుపు గ్రూపు సభ్యులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మెరుగైన గ్రూపులలోని సభ్యుల్లో ఒకరిని లక్కుపతి దీదీ కింద ఎంపిక చేసి లక్ష రూపాయలు చొప్పున రుణం అందజేస్తున్నట్లు చెప్పారు. కొనకనమిట్ల యూనియన్ బ్యాంక్ పరిధిలో రు.2 కోట్లకు పైగా స్వయం సహాయక గ్రూపులకు రుణాలు మంజూరు చేశామన్నారు. మునగపాడు యూనియన్ బ్రాంచ్ మేనేజర్ అరుణ కుమార్ మెహతో మాట్లాడుతూ రు. 50లక్షలు రుణాలను గ్రూప్ సభ్యులకు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సుధాకరరావు, సీసీ సాయిలు, అసిస్టెంట్ మేనేజర్ విద్యా, మునగపాడు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సిబ్బంది, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు. రుణాలు రికవరీలో చురుకుగా పనిచేసిన వి వో ఏ లకు బ్యాంకు మేనేజర్లు బహుమతులు అందజేశారు.




# మూల రక్తకణాలు దానం చేసి పాప ప్రాణం కాపాడిన క్విస్ విద్యార్థి

**అభినందించిన కళాశాల యాజమాన్యం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: చదువులోనే కాదు సామాజిక సేవలో సైతం క్విస్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఎప్పుడూ ముందే ఉంటారు. విద్యాబుద్ధులే కాదు సమాజానికి ఉపయోగపడే ఎన్నో మంచి విషయాలు బోధిస్తారు క్విస్ కళాశాలలో అదే సామాజిక స్ఫూర్తితో క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ బీఎస్ రెండో ఏడాదిలో చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దోనపాటి సుబ్బారెడ్డి ఒక నిండుప్రాణాన్ని నిలబెట్టారు. హైదరాబాద్‌లోని బసవ తారకం ఆసుపత్రిలో క్యాన్సర్ పోరాడుతున్న ఆరేళ్ల చిన్నారి చికిత్స కోసం మూల రక్తకణాలను ఇచ్చి ప్రాణపాయ స్థితి నుంచి బయటపడేశారు. సుబ్బారెడ్డి చేసిన ఈ మంచి పనిని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రిలు అభినందించారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు సైతం సుబ్బారెడ్డి కుటుం బానికి, క్విస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. సుబ్బారెడ్డి చేసిన ఈ గొప్ప పనిని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి హనుమంతరావు, సీఎస్ బీఎస్‌హెచ్‌వోడీ డాక్టర్ సునితా రాణి అభినందించారు. క్విస్ కళాశాల కల్చరల్, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవ నీతకృష్ణన్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాద్రిపాలెం పంచాయతీలోని హనుమంతుని చెంచుగూడెంలో నివాసం ఉంటున్న చెంచు గిరిజనులకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని మంగళవారం వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడ శ్రీశైలపతి నాయుడు, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్యలు తహసిల్దార్ శైలేంద్ర కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గూడెంలో కొన్నేళ్లగా నివాసం ఉంటున్నారని తెలిపారు. పక్కా గృహాలు మంజూరు కావాలంటే ఇళ్ల పట్టాల అవసరమని హౌసింగ్ అధికారులు చెప్తున్నట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ 3వ వార్డు నెంబర్ చేదూరి కిషోర్ ఉన్నారు.

## ప్రతిభ పరీక్షలో శ్రీసూర్య విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని అన్నవరప్పాడు 2వ లేన్‌లోని శ్రీ సూర్య విద్యానికేతన్ విద్యార్థులు రామానుజన్ ప్రతిభ పరీక్ష లో జిల్లా స్థాయి బహుమతులు పొందారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ బిఎస్ఆర్. శాస్త్రిలు మెమోంటోలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేసారు. 8వ తరగతి యసేశ్రీ, 8వ తరగతికి చెందిన రోహిత జిల్లా స్థాయి ప్రధమ బహుమతి పొందారు. 7వ తరగతి లిఖితా మాధురి, 5వ తరగతి జహిర్,4వ తరగతి డయానా జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతు విద్యార్థులు విజేతలను స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రతిరోజూ విద్యార్థులు వార్తా పత్రికలు చదవి రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలకు సంబంధించిన వర్తమాన వ్యవహారాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు గణితంలో కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులైన షేక్ నజ్మా, ఆదిలక్ష్మి, అన్వర్‌లను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంఘాల ద్వారా కందులు కొనుగోలు

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు కొనుగోలు కేంద్రం మంగళవారం కురిచేడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మండల వ్యవసాయాధికారి పి.మధుబాబు అధ్యక్షతన ప్రారంభించారు. మండల రైతులు పండించిన కంది పంటకు కింటా ఒకటికి 7550 రూపాయలు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. తేమశాతం 12శాతం లోపు ఉండవలెనని వ్యవసాయ అధికారి తెలియజేశారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి మధుబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పి.డి.సి.సి బ్యాంక్ మేనేజర్ డి.శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ఎం.రవితేజ, పి.ఎ.సి.ఎస్. పర్సనల్ ఇన్చార్జ్ జి.వరప్రసాద్, పి.ఎ.సి.ఎస్. సీఈవోలు గూడూరి చిన్న కోటేశ్వరరావు, కురిచేడు, ఆలూరి వీరబ్రహ్మం, వెస్ట్ కంభంపాడు, వి.ఎ.ఏలు జె.వెంకటేశ్వర్లు, ఏ.వి. రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యలతో ఆరోగ్యానికి మేలు




దర్శి, మేజర్‌న్యూస్: చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి మేలు అని మెడికల్ ఆఫీసర్ కాశీ చేతన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెల్తీ వుమెన్, హ్యాపీ ఉమెన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. న్యూట్రిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక తల్లులందరికీ ఆరోగ్యం మీద చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యత వివరించారు. యోగ క్లాస్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ క్లినిక్ మెడికల్ ఆఫీసర్ కాశీ చేతన్, హెచ్‌వి సుహాసిని, అంగన్వాడీ సూపర్వైజర్ అనురాధ యాక్టింగ్ సూపర్వైజర్స్ రమాదేవి, ఆనంద లత, కార్యకర్తలు, స్థానిక తల్లులు పాల్గొన్నారు.

# రైల్వేలైన్ బాధితులకు పరిహారం వెంటనే చెల్లించాలి: ప్రజా సంఘాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: నడకుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా కనిగిరి మండలం పేరంగుడిపల్లి రైల్వే లైన్ బాధితులకు పరిహారం చెల్లించకుండా, బాధితులను ఒత్తిళ్లకు భయభ్రాంతులకు గురిచేయడాన్ని అంగీకరించమని ప్రజా సంఘాలు మంగళవారం ఎమ్మార్వోకు స్పష్టం చేసాయి. గత 14 ఏళ్ళుగా నిర్వాసితులు అధికారుల చుట్టూ నష్టపరిహారం కోసం తిరుగుతున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు, బాధితులను మభ్యపెడుతూ వచ్చారని చివరకు మార్చి రెండవ తేదీన రెవెన్యూ సిబ్బంది స్థానిక పోలీసులను, ప్రోక్లైన్‌ను వెంటపెట్టుకొని వచ్చి ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళిపోతారా లేదా కూల్చమంటారా అని బెదిరించడం ఏమిటని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. తహశీల్దార్ రవి శంకర్ మాట్లాడుతూ బాధితులకు పరిహారం ఇప్పిస్తామని మేము హామీ ఇస్తున్నాం కనుక రైల్వే లైన్ నిర్మాణానికి ఆటంకం కలిగించకుండా ఖాళీ చేసి వెళ్లిపోవాలని కోరడం జరిగింది. దీనికి స్పందించిన ప్రజాసంఘాల




నాయకులు నష్టపరిహారానికి సంబంధించిన స్పష్టమైన హామీని మీరు రాతపూర్వకంగా ఇవ్వకుండా మీ మాటను నమ్మలేమని, ఇలా నమ్మే ఇప్పటివరకు బాధితులు మోసపోయారని అన్నారు. బాధితుల్లో ఒకరైన అంబటి సుజాత మాట్లాడుతూ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పునాది గుంతలో పడి తమ బిడ్డలు ఇండ్ల దినేష్, ఇండ్ల లోకేష్ చనిపోయారని, ఇప్పుడు బాధితులకు నెత్తిన నీడ లేకుండా యిండ్లను కూల్చి అనాధలను చేస్తారా. ఇదేమి పద్ధతి?మీకు కుటుంబాలు లేవా ?బాధితులుగా ఉన్నఫలంగా మేము ఎక్కడికి వెళ్ళగలం అని అన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ తొలిదశలోనే నష్టపరిహారానికి సంబంధిం చిన రిపోర్ట్ పంపడంలో పొరపాట్లు జరిగాయని, ఆ పొరపాట్లను సవరించడానికి మేము ప్రయత్నం చేస్తున్నా మని, అందుకు కొంత సమయం పడుతుందని,ఎమ్మెల్యే కూడా ఇందులో తన వంతు కృషి చేస్తున్నారన్నారు. బలవంతంగా ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తే, ఏదైనా జరగరానిది జరిగితే, ఖచ్చితంగా అధికారులుగా మీరు బాధ్యులు అవుతారని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. దీనితో సమస్య తీవ్రతను తక్షణమే ఆర్డీవో ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని పరిహారం కచ్చితంగా అందే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పివి శేషయ్య సిఐటియు, జిపి రామారావు వ్యవసాయ కార్మిక సంఘం, పి.మోహన్ దళిత హక్కుల పోరాట సమితి, సిహెచ్ పవన్ కళ్యాణ్ ఏఐఎస్ఎఫ్, టి.తిరుపతిరావు బీసీ సంఘాల ఐక్యవేదిక, ఇండ్ల మాలకొండ రాయుడు, అంబటి వెంకటేశ్వర్లు, అంబటి నాగరాజు, యిండ్లా వెంకటేశ్వర్లు, బాధితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళల సమస్యలపై డిబేట్



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఈ నెల 1 నుండి 8 వరకు నిర్వహించబడుతున్న 'మహిళా దినోత్సవ వారోత్సవాల్లో' భాగంగా బుధవారం పందిళ్ళపల్లి హైస్కూల్లో 'మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు' సంబంధించి 6, 7, 8 తరగతుల బాలికలకు వేటపాలెం సబ్ ఇన్స్పెక్టర్ మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 'డిబేట్' నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సభలో 7, 8 తరగతులకు చెందిన బాలికలు ఇరపని లాస్య శ్రీ, గద్దె పావని, బట్ల రిషిత, డక్కుమళ్ల సిరివల్లి మొదలగు విద్యార్థినిలు "డిబేట్లో" పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ, ప్రాచీన భారతీయ సమాజంలో బాలికలు, మహిళలు అనేక సామాజిక దురాచారాలకు, వేధింపులకు గురయ్యారని, ముక్కు పచ్చలారని 3 సంవత్సరాల బాలికలకు పండు ముసలైనటు వంటి మగవాళ్ళతో బలవంతంగా ద్వితీయ వివాహం చేసేవారని తెలియచేశారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ బాలికల ఆవేదనను అర్థం చేసుకొని, పాఠశాలలో గాని, సమాజంలో గాని, మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఏవైనా సమస్యలు ఎదురైనా, మీరు ఏమాత్రం భయపడకుండా, ధైర్యంగా 112కి ఫోన్ చేసినట్లయితే, వెంటనే పోలీస్ శాఖ మీకు రక్షణ కల్పించి, మీ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని శిక్షించడం జరుగుతుందని అభయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, శంఖం లలిత పరమేశ్వరి ఉమ్మిటి వేణుగోపాలరావు, కర్ల నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సిడిపిఒ టి.అరుణ ఆదేశాల మేరకు మండలంలోని రామాయపట్నం నందు సూపర్వైజర్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా తల్లులకు చిరుధా న్యాల ప్రాముఖ్యత, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలు, దత్తత, ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్ల గురించి క్వొత్తులతో కిషోర్ బాలికలకు వివరించారు. ఆరోగ్య మహిళ-ఆనంద మహిళల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు అభినందనీయం



నగరం, మేజర్‌న్యూస్: ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధరరావు, నగరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు వైపీఎన్ ప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో అందుకు ఆలపాటి గెలుపు కోసం మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు శివప్రసాద్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి పోలింగ్ జరిగేంత వరకు ఓటర్లను కలిసి అభ్యర్థి గెలుపుకు అహర్నిశలు శ్రమించినం దున కృతజ్ఞతలు తెలిపుతూ, శివప్రసాద్‌ను సత్కరించారు. ఆలపాటి గెలుపు కోసం కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## పోషకాహారం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యం సురక్షితం



కనిగిరి, మేజర్‌న్యూస్: పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎంఎవిఎస్ పార్వతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కనిగిరి మండలం గురువాజిపేట1 అంగనవాడి కేంద్రంలో పోషకాహార లోగోను ప్రదర్శించారు. లోగోలో ప్రదర్శించిన పదార్థాలలో ఉండే పోషకాలను గుర్చి, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లలో ఉండే పోషకాలు అవి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజ నాలను గుర్చి వివరించారు. అనంతరం యోగాలో పాల్గొన్నారు. యోగ ద్వారా మెద డుకు, శారీర భాగాలకు రక్తప్రసరణ జరుగుతుందని, మానసిక ఒత్తిడికి గురికా కుండా మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలియజే శారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఐ.రా జ్య లక్ష్మి, వై.విజయ కుమారి, ఎస్.కుమారి, జి.రాజేశ్వరి, ఆర్.బాలనాగమ్మ, పి.మల్లేశ్వరి, కే.ఝాన్సీరాణి, శాంతి, గర్భవతులు, తల్లులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలి: ఎంఈఓ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించి సకాలంలో సక్రమంగా అందించాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, చింతపూడు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో వంటశాలలను మధ్యాహ్న భోజనంను పరిశీలించి గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేవిధానం మెనూ అందించేవారని ఇప్పుడు నూతనంగా ప్రకటించిన మెనూ ప్రకారం నాణ్యతగా రుచికరంగా విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. అదేవిధంగా పాఠశాలలకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, చిక్కీలు ముందుగా పరిశీలించి నాణ్యతగా ఉన్న వాటిని విద్యార్థులకు అందించాలని గడువు ముగిసిన కోడిగుడ్లు చిక్కీలు పక్కన పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు యం.కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో విలువలతో కూడిన రాజకీయం చేయాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: 'అధికారం ఏ ఒక్కరికీ శాశ్వతం కాదు..నలబై సంవత్సరాలు రాజకీయ చరిత్ర,నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన అనుభవం వయసు రీత్యా పెద్దవారైఉండి హుందాగా ప్రవర్తించల్సింది పోయి ఒక సామాన్య కార్యకర్తగా మాట్లాడటం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇది సరికాదు.ప్రజలంతా ఇది గమనించాలి.. 'అంటూ వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లింగంగుంట్ల రాములు మంగళవారం ఒక కార్యక్రమంలో అన్నారు. ఒక ఉన్నత స్థానంలో ఉన్న చంద్రబాబు బహిరంగంగా వైఎస్ఆర్సీపీ వారికి ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పనులు చేయమాకండి అని క్రింది స్థాయి వారికి చెప్పడం సరైన నాయకత్వం కాదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలలో ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదని విలువలతో కూడిన రాజకీయం చేశాడని కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, పార్టీలు చూడం అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని చెప్పిన నాయకుడు జగన్ అని అన్నారు.ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై నియోజక వర్గ ప్రజలు చూపిన ఆదరాభి మానాలను కొంతమంది అధికార పార్టీ నాయకులు చూసి తట్టుకోలేకపోతున్నరన్నారు.గ్రామ స్థాయి నాయకులు కూడా ఎంఎల్ఏను వ్యక్తి గతంగా దూషించడం తీవ్ర అభ్యంతరకర మన్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికి ఉందా అని ప్రశ్నిచారు.

## చినగురవయ్యకి కదిరి పార్థసారథి ఘన నివాళి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట పంచాయతీ కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు, మండల తెలుగురైతు అధ్యక్షుడు తులాబందుల చినగురవయ్య ఇటీవల ఆకాల మరణం చెందగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు నాయకులు పాల్గొని చినగురవయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా చినగురవయ్య మండలంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సరదాగా ఉండేవాడని కులమ తవర్గ భేదాభిప్రాయాలు లేకుండా అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొందినవాడని మంచివ్యక్తి అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి, డాక్టర్ తులాబందుల చలమయ్య నాయుడు, యన్.సి.మా లకొండయ్య, కదిరి రమణయ్య, కుక్కా తిరపతయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, తోట వెంకటేశ్వర్లు, యం.నారాయణరెడ్డి, టి.ఈశ్వరయ్య, యం.కాశిరెడ్డి, కె.వెంకట కొండయ్య, కె.ప్రసాద్, వరికూటి హనుమంతు, బి.టి.రెడ్డి, ఐ.శ్రీనివాస్, పలువురు నాయకులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి



నగరం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నగరంలోని ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలిక అత్యాచారానికి గురైనట్లు ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. మంగళవారం బీసీ ప్రజా సంఘాల నేతలు నగరంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సంఘటన వివరాలను అందజేశారు. వారిలో బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జిఆర్ భగత్‌సింగ్, బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊసవరపు వెంకటేశ్వర్లు ఉన్నారు. వీరి కథనం మేరకు నగరం ఎస్టీ కాలనీలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను ఇదే గ్రామానికి చెందిన బీసీ ఇంటర్మీడియెట్ చదువుతున్న మరకా వినయ్ ఇటీవల అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ వర్గం పట్ల సమాజంలో చిన్నచూపు ఉంది. దేవరకొండ శ్రీనివాసరావు-రమణ దంపతులకు ముగ్గురు కుమార్తెలుండగా, వారిలో పెద్ద కుమార్తెపై అత్యాచారానికి పాల్పడినందున ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కఠినంగా శిక్షించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం 5 ఎకరాల భూమి, ఇంటి స్థలంతోపాటు ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఎక్స్‌గ్రేషియో ప్రకటించి, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలను విద్యావకాశం కల్పించాలి. భవిష్యత్‌లో ఇలాంటి అత్యాచారాలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసికొంటూ, చట్టాలను అమలు చేయాలని వారు కోరారు.

## కలసికట్టుగా పనిచేసి గెలిపించాం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు కలసి పనిచేసి ఎమ్మెల్సీ గా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించామని టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతి రావు అన్నారు.కర్లపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో కృష్ణ - గుంటూరు జిల్లాల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 82320 అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, పార్లమె ంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి, యేట్రవారి పాలెం సర్పంచ్ చీరాల శ్రీనివాస రెడ్డి టిడిపి నాయకులు మద్దాల ముసలయ్య ,మాడా శ్రీనివాస రావు, మద్దిబోయిన బుల్లియ్య, అంగల కుదురు ప్రకాష్ రావు, నక్కల శేషాద్రి, బోయిన ముసలయ్య,పులుగు సముద్రాలు రెడ్డి, దొంతియిన కొండలు రెడ్డి, కాగిత విజయరాజు,కుంచాల శివ నాగిరెడ్డి, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, మేకల యిర్మీయా, కర్లపాలెం మండల జనసేన అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, జనసేన నాయకులు చిలకల సూరేంద్ర, యానాది, నాయకులు యేట్ర హరి ప్రసాద్ రెడ్డి,దొంతిబోయిన సత్యేశ్వర్ రెడ్డి,దొంతియిన శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## రైతులు యూనిక్ ఐడిని పొందాలి



నగరం, మేజర్‌న్యూస్ : వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేస్తున్నందున స్వంత భూమి గల రైతులందరికీ ప్రభుత్వం 14 అంకెలు గల యూనిక్ ఐడిని అందించనున్నారని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దవరం రైతు సేవా కేంద్రంలో నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంట నమోదు చేయించుకున్న రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. ప్రతి రైతు ఈ గుర్తింపు నెంబరు కోసం తప్పనిసరిగా ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద నమోదు చేసికోవాలన్నారు. అలా చేయని రైతులకు ప్రభుత్వం వారు అందించే సంక్షేమ పథకాల్లైన పిఎం కిసాన్, రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, యంత్ర పరికరాలు, రుణాలు మొదలైనవి నిలిచిపోతాయని హెచ్చరించారు. రైతులు తమకు చెందిన పట్టాదారు పాసు పుస్తకము లేదా 1బి, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతోపాటు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబరుతో రైతు భరోసా కేంద్రాల వద్ద అందజేయాలని రమేష్‌బాబు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు వై. కోమలి, పి. కృష్ణమోహన్, రైతులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలలో ఎక్కువ పోషకాలు

### మున్సిపల్ కమిషనర్ కృష్ణయ్య

చీమకుర్తి, మేజర్‌న్యూస్: నేడు అన్ని రంగాలలోనూ ముందున్న మహిళలు, తమ అద్భుత తెలివి ఆలో చించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కృష్ణయ్య, ఎంపీడీవో కే.రాఘ వేంద్ర, తహసిల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. మంగళ వారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మంగళ వారం చిరుధాన్యాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉంటాయని అంగనవాడి కార్యకర్తలు పిండి వంటలు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణయ్య, ఎంపీడీవో కేరాఘువేంద్ర, తాసిల్దార్ బ్రహ్మయ్య హాజరై మాట్లాడుతూ మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పోలీస్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా మహిళలు స్వీకరించి 100 శాతం వాటికి న్యాయం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్లు కుంచాల ప్రమీల, ఆర్.పిచ్చమ్మ, దేవసేన, అంగనవాడి కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్థిక వ్యవస్థ అంశంపై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్. యమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకురాలు కే.లక్ష్మి భారత ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో అర్థశాస్త్ర ప్రాముఖ్యతను గురించి విద్యార్థు లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.యల్.సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ జి.సాయిసురేష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.సి.హెచ్. మాణిక్యారావు, అర్థశాస్త్ర విభాగధిపతి డా.మర్రి బాబు రావు,అధ్యాపక,అధ్యాపకేతర,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు సీసీ కెమెరాలు బహుకరణ

రాచర్ల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్సై కోటేశ్వరరావుకు స్థానిక టిడిపి నాయకులు సీసీ కెమెరాలను బహుకరించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ దామోదర్ ఇచ్చిన పిలుపుతో రాచర్ల టిడిపి అధ్యక్షులు యోగానంద ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అందరూ కలిసి 10సీసీ కెమెరాలు ఎస్ఐ కోటేశ్వరరావు కు అందించారు. ఈ సీసీ కెమెరాలను రాచర్ల పట్టణ పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూస్తా మని ఎస్ఐ అన్నారు. సీసీ కెమెరాలు అందించిన టిడిపి నాయకులకు రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.



# వికసిత్ భారత్‌కు భద్రత, శ్రేయస్సే కీలకం



కనిగిరి, మేజర్‌న్యూస్: వికసిత్ భారత్‌కు భద్రత, శ్రేయస్సు కీలకం అని న్యాయవాది కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ భద్రత దినోత్సవం సంద ర్భంగా మంగళవారం కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు గుడ్ హెల్ప్ ఫౌండేషన్,కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రత నిబంధనల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జాతీయ భద్రత,ప్రజా ఆరోగ్యం, పర్యావరణ రక్షణే ధ్యేయంగా భారత కార్మిక మంత్రిత్వ శాఖ 1966 మార్చి 4న నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఇండియన్ ఏర్పాటు చేసిందని దీని ఆవిర్భావ దినోత్సవం పురస్క రించుకొని ప్రభుత్వం 1972 నుంచి ఏటా జాతీయ భద్రత దినోత్సవంను జరుపుకుంటు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణం, కార్యాలయ భద్రత, ఆరోగ్య నియమాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ భద్రతతో పాటు పలు భద్రత విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్ లైన్ 181,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, పోలీస్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి అవగాహన కలిగిం చారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు, ఐ సిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యామ్యూల్ గెర్షోమ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, హెల్త్ డిపారట్మెంట్ దాసరి ఓంకార్, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల నిర్వహణలో జవాబుదారితనం ఉండాలి



పంగులూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని డ్యుమా పిడి విజయలక్ష్మి అన్నారు.2024- 2025 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం పంగు లూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించారు. ఎంపీడీవో కే. స్వరూప రాణి అధ్యక్షతన జరిగిన ప్రజావేదికలో, పిడి విజయ లక్ష్మి సోషల్ ఆడిట్ పై సమీక్ష నిర్వహించారు. మండలంలో గడచిన ఆర్థిక సంవత్సరంలో 9 కోట్ల 69 లక్షల రూపాయలు విలువచేసే పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల వారీగా సోషల్ ఆడిట్లో గుర్తించిన లోపాలపై సమీక్ష చేసిన పిడి విజయలక్ష్మి మాస్టర్ లోపాలు, ప్రొసీజర్ ల్యాప్స్‌కు సంబంధించి 17వేల రూపాయలను సిబ్బంది నుండి రికవరీ చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల పనులకు సంబంధించి డైరీ నిర్వహించుకుంటే చర్యలు తప్పవని హెచ్చ రించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 10 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపడుతున్నట్లు పిడి విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాయిని ప్రమీల, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, విజిలెన్స్ అధికారి శోభన్, ఏపీ డి కోటయ్య నాయక్, ఏపీవో సంతోషం, లక్ష్మీదేవి, ఎన్ ఆర్ పి లు, పి ఆర్ పి లు, ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రగతికి సమగ్ర చర్యలు అవసరం: ఐటిడిఏ పిఓ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురంలో జరిగిన పరిచయ సమావేశంలో ఐటిడిఎపిఓ వెంకట శివప్రసాద్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా మూడు జిల్లాల ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, గురుకులం ప్రిన్సిపాల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు పదవ తరగతి ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణతశాతం పెంచాలని తెలియ జేశారు. ఉపాధ్యాయులందరూ గూడెం వారిగా హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించాలని తెలియజేశారు. గూడెంలో ప్రతి ఒక్క చెంచులకు తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఫుడ్ బాస్కెట్ ఇవ్వాలని, అందులో ఉపాధ్యాయులు తమ వంతు విధులు నిర్వహిం చాలని తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతిక విలువలు విద్యా నైపుణ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐ టిడిఏ ఏఎమ్.ఓ.పి రామాంజనేయులు, ఎంఈఓ కొండలరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బి.మంతన్న, ఐటిడిఏ ఎంజీఎన్ఆర్ఇఎస్ సాంకేతిక సహాయకులు షేక్.లాల అహ్మద్ పాల్గొన్నారు.

# మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు : కమిషనర్ డానియేల్ జోసఫ్



కనిగిరి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మునిసిపల్ కమీషనర్ డానియల జోసెఫ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణంలోని ఇమామ్‌లు, మోజాన్‌లు, మసీదు కమిటీ నిర్వాహ కులు, ముస్లిం సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ జోసెఫ్ మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రంజాన్ మాసం సందర్భంగా కనిగిరి పట్టణం లోని మసీదుల వద్ద మంచినీరు, పారిశుధ్యం, నిరంతర విధ్యుత్ సరఫరా, వీధి దీపాలు ఉండేలా చూస్తామ న్నారు. పురపాలక సంఘం పరిధిలోని మసీదుల చుట్టూ నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించా లని శానిటరీ ఇన్స్పెక్టర్‌కి ఆదేశించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ నిర్వాహకులతో సమస్యలు తెలుసు కుని మునిసిపల్ కార్మికులతో విద్యుత్, పారిశుద్ధ్యం, బ్లీచింగ్ చల్లిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధా

చీరాల, మేజర్‌న్యూస్: స్థానిక కోర్టు భవనంలో ఈనెల 8 తారీఖున జరగనున్న జాతీయ లోక్ అదా లత్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధా మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ లోక అదాలత్ లో అన్ని సివిల్ క్రిమినల్ చెక్కు బౌన్స్ కేసులు, పిడబ్ల్యూసీ కేసులు రాజీ చేయబడునని తెలిపారు. ప్రతి ఒక్క కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని అమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి సంబందించి 5వ తరగతి ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.మాధవి తెలిపారు 5వతరగతికి 80 సీట్లు 7,8 తరగతులకు సంబందించి ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు ఆసక్తి గల విద్యార్దలు మార్చి 31 వతేది లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25 వ తేదిన ఎంట్రన్స్ టెస్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు చీమకుర్తిలో బీసీ కార్పొరేషన్ ఆదరణ-3 సమావేశం



చీమకుర్తి, మేజర్ న్యూస్: చీమకుర్తి మున్సిపల్ ఆఫీసులో 5వతేదీ బుధ వారం ఉదయం 11 గంటలకు బీసీ కార్పొరేషన్ ఆదరణ-3 కార్యక్రమానికి సంబ ంధించి కుల వృత్తి సంఘాలతో మండల స్థాయి సమావేశం నిర్వ హించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వై రామ కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఆదరణ-3 కార్యక్రమానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ ద్వారా ఆధునిక పనిముట్లు వాటి నాణ్యత/ కంపెనీల/ ఏజెన్సీల వివరాలు సేకరించుట కొరకు కుల వృత్తి సంఘాలతో సమావేశం ఉంటుందని, కావున పట్టణం లో ఉన్న కుల వృత్తి సంఘాల వారందరూ తప్పని సరిగా హాజరు కావలసిందిగా మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 5వ తేదీ బుధవారం 33కెవి నూతన లైన్‌వర్క్ చీమకుర్తి మండలం ఉప్ప లపాడు, మర్రిచెట్లపాలెంలో జరుగుతున్నందున మర్రి చెట్లపాలెం,రామతీర్థం, చీమకుర్తి, ఆర్ఐ పురంలో ఉన్న ఫ్యాక్టరీలకు మరిచెట్లపాలెం పి. నాయుడు పాలెం, పీఎం పాలెం బండ్లమూడి. టీ గుడిపాడు వై గుడిపాడు మంచికలపాడు గ్రామాలకు గృహ గృహే తర వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో మధ్యా న్నం 1.00 నుండి సాయంత్రం 6.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కనుక వినియోగదా రులు సహకరించాలని విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ ఆర్ మోహన్‌రావు, అసిస్టెంట్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపు చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం బక్కిరెడ్డిపాలెం యానాదులుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి న్యాయం చేయాలనీ మరియు యానాదులు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేసి న్యాయం చేయాలనీ కోరుతూ చీమకుర్తి మండలం ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో 6వ తేది గురువారం ఉదయం 09:30 గంటలకు చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని బక్కిరెడ్డిపాలెం యానాదుల ఐక్య పోరాట సమితి ఒక ప్రకటనలో తెలిపింది. ధర్నా కార్యక్రమానికి ప్రజా సంఘాలు నాయకులు, కుల సంఘాల నాయకులు, ఉద్యమ కారులు, పోరాట యోధులు, మానవతా వాదులు బాధితులుకు అండగా నిలిచి కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.





# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లను అందజేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం నందు స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా మంజూరైన నాలుగు గ్రామ పంచాయతీలకు చెత్త తరలింపు ట్రాక్టర్లను మంగళవారం దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతులమీదుగా శివరాంపురం, నాగంబొట్ల పాలెం, బొద్దికూరపాడు, లక్కవరం గ్రామ పంచాయతీలకు అందజేశారు. లక్ష్మీతో పాటు టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, మండల ఇంచార్జ్ ఎంపీడీవో హనుమంతరావు, ఇన్చార్జి తహసీల్దార్ ఇమ్మాను యేలు రాజు, ఆయా పంచాయతీల కార్యదర్శిలు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ మన ఊరు మనం బాగు చేసుకుందాం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రేకెత్తించే కార్యక్రమంలో భాగంగా మన కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆలోచనలలో భాగంగా మన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నిర్వహణలో చేయి చేయి కలుపుదాం మన ఊరు మనం శుభ్రం చేసుకుందాం అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రతినెలా మూడవ శనివారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అంతేకాక మండల కేంద్రాలు పెద్ద పెద్ద గ్రామాలలో కూడా చెత్తను పేరుకుపోకుండా చెత్త తరలింపు ట్రాక్టర్లను స్వచ్ఛ కార్పోరేషన్ మిషన్ ద్వారా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని మన ఊరు




మనం బాగు చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత వారంలో దర్శి పట్టణంలో ఒక మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టి పార్కు అభివృద్ధి చేసి చూపామని వెల్లడించారు. ప్రజా భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున స్వచ్ఛంద సంస్థలు ప్రజలు తరలివచ్చి పార్కు బాగు చేసుకునే కార్యక్రమంలో నాతో పాటు భాగస్వాములు ఇవ్వడం నాకెంతో స్ఫూర్తినిచ్చింది. అదే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో యువత మహిళలు స్వచ్ఛంద సంస్థలు మన ఊరు మన బాగు చేసుకుందాం అనే కార్యక్రమానికి ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. మన కూటమి ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలకు మనమందరం చేదోడువాదోడుగా నిలవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే ఈ చెత్త తరలింపు ట్రాక్టర్లను సక్రమంగా సద్వినియోగం చేసుకొని ప్రతి గ్రామం క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చుకోవాలని తద్వారా పరిసరాలు పరిశుభ్రమై ప్రజారోగ్యానికి దోహదపడుతుందని కోరారు. ఒక డాక్టర్‌గా పరిశుభ్రం ద్వారానే ఆరోగ్యం సాధ్యమవుతుందని నాకు తెలుసు అన్నారు. మన ప్రియతమ నాయకులు కూడా ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ స్వచ్ఛత కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం శుభపరిణామన్నారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు ప్రజలందరూ భాగస్వామ్యం అవసరమని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిది నెలల కాలంలోఅనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నిరుద్యోగ యువతకు ఊతమిస్తూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలు వేస్తున్నామని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శాగం కొండారెడ్డి, మానం రమేష్‌బాబు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, పిన్నిక రమేష్‌బాబు, ఇడమకంట శ్రీనివాసరెడ్డి, కైపు రామకోటిరెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, రాచకొండ వెంకట్రావు, గోపి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, గొల్లపూడి వేణుబాబు తురకపాలెం సర్పంచ్, గురవారెడ్డి కొర్రపాటివారిపాలెం సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి -రామయ్య, యువ నాయకులు సురేష్, జీ.గిరికృష్ణ, యాతం శ్రీనివాస్‌రెడ్డి, కె.రామలక్ష్మయ్య, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి సిడిపిఓ భారతి, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు.

# విద్యుత్తు ఛార్జీలు పెంచలేదు... పెంచబోదు

**మొదటి పేజీ తరువాయి** కూడా మరో రూ.11,000 కోట్లు పెంపుపై ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తి కావాల్సి ఉండగా, దానిని దాదాపు 20 నెలల కాలానికి సాగదీసిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ప్రతిపాదనలతో పెరిగిన రూ. 15,000 కోట్ల విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వంపై మోపేలా ప్రజలను మభ్య పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఛార్జీలు పెంచిన వాళ్లే రోడ్లెక్కి ధర్నాలు చేయడం, ప్రశ్నలు వేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

### తెదేపా హయాంలో మిగులు విద్యుత్తు

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి పరంగా అనేక అవాంతరాలు ఎదుర్కొందని తెలిపారు. 2014లో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. 2014 - 2019 మధ్య కాలంలో ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని వివరించారు. 2019 ఎన్నికల సమయానికి ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. టీడీపీ హయాంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం అధికారం చేపట్టిన వైసీపీ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. కృష్ణపట్నం రెండో ఫేజ్, ఇబ్రహీపట్నం వీటీపీఎస్ ఐదో ఫేజ్ ప్లాంట్లను షట్ డౌన్ చేయించి ఉత్పత్తిని నిలిపి వేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పోలవరం ప్రాజెక్ట్ 2019 సమయానికి 70 శాతం పూర్తయినా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో మిగిలిన 30 శాతం పూర్తి చేయలేదని చెప్పారు. అంతే కాకుండా కొత్త పవర్ ప్లాంట్ల నిర్మాణాలు లేకుండా చేశారని ఆరోపించారు. పునరుత్పాదక విద్యుత్ రంగానికి సంబంధించి గత ప్రభుత్వం సోలార్, విండ్ ఉత్పత్తిని కూడా ఆపేశారన్నారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ ల పేరుతో సుమారు రూ.10,000 కోట్లతో విద్యుత్ కొనుగోళ్ల చేసి ఆ భారం ప్రజలపై వేశారని మంత్రి వెల్లడించారు. విద్యుత్ సంస్థల నిధుల్ని కూడా బేవరేజెస్ కార్పొరేషన్‌కు మళ్లించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఎద్దేవా చేశారు.

### జగన్ లేఖతో రాష్ట్రానికి అపార నష్టం

అడ్డగోలు విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ఖజానాపై భారం మోపడమే కాకుండా పీఎం కుసుమ్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌కు వద్దంటూ వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు అద్దం పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. పీపీఏ లను రద్దు చేయడమే కాకుండా... ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని తెలిపారు. పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి తరిమేశారని వాపోయారు. అంతే కాకుండా విదేశీ ప్రతినిధులతో తిట్లు కూడా తిన్నారని ఎద్దేవా చేశారు. ఇవేమీ బయటపడకుండా... సత్యదూరమైన మాటలతో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 2014 -19 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో గానీ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గానీ ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, ఇక పైనా పెంచబోమని మంత్రి గొట్టిపాటి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు జెన్కో ద్వారా నాణ్యమైన విద్యు త్‌ను రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

### పగటి పూటే 9 గంటల విద్యుత్

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 65 శాతం విద్యుత్ కొనుగోళ్లను తగ్గించామని మంత్రి గొట్టిపాటి సభాముఖంగా వెల్లడించారు. జెన్‌కోను సమర్థవంతంగా వినియోగించుకుంటున్నామని తెలిపారు. ఉత్పత్తి అయిన విద్యుత్ నిరుపయోగం కాకుండా కేంద్ర ప్రభుత్వ సహాయ, సహకారాలతో బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థను తీసుకొస్తున్నామని వెల్లడించారు. దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. పీఎం కుసుమ్ పథకం కావాలంటూ ప్రధానికి లేఖ రాశామని తెలిపారు. కుసుమ్ పథకం ద్వారా ఇప్పటికే లక్ష కనెక్షన్లు తీసుకున్నామని మరో రెండు లక్షల కనెక్షన్లకూ అనుమతులు మంజూరయ్యాయని వివరించారు. పీఎం కుసుమ్ సహకారంతో రైతులకు పగటి సమయంలోనే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.



## మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి: కంది రవిశంకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జనసేన నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త కంది రవిశంకర్ సూచించారు. మంగళవారం ఒంగోలులోని రవి ప్రియ మాల్‌లో మహిళ దినోత్సవ వేడుకలు గురించి వీర మహిళలతో సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లకు సంబంధించిన చర్చించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, వీరమహిళలు ఉన్నారు.



## ‘మీకు తెలుసా’ అవగాహన నివేదిక ఆవిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా వ్యవస్థలు, సామాజిక కార్యకర్తలు సమన్వయతో కృషి చేస్తే హెచ్ఐవి ఎయిడ్స్‌ను సమాజం నుండి పూర్తిస్థాలు నిర్మించడం సాధ్యమవుతుందని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసినట్లయితే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల మరణాలు తగ్గించడం సాధ్యమవుతుందని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయ పేర్కొన్నారు. మంగళవారం ఆశా డే పుష్కరించుకుని అద్దంకి తురకయ్యపాలెంలోని అప్పర్ ప్రైమర్ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ‘మీకు తెలుసా? అవగాహన కార్యక్రమమాల పూర్తి నివేదికను జిల్లా వైద్యానికి అధికారి డాక్టర్ కే.విజయ చేతులమీద హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ ఆవిష్కరించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి: డిఎంహెచ్‌వో

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖామంత్రి డా. వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో రంగరాయుడు చెరువు వద్ద ఉన్న పశుసంవర్దక శాఖ సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, స్టాఫ్ నర్సులకు కన్ను, చెవి, ముక్కు, నాలుక, అత్యవసర చికిత్సా, వృద్ధాప్య రక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో డిఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు పలు సూచనలు చేశారు. వైద్యాధికారులు ప్రతిరోజు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. ప్రాథమికదశలోనే వ్యాధులను గుర్తించి సకాలంలో సరైన చికిత్సను అందించినట్లకు అయితే ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ సూరి బాబు మాట్లాడుతూ రూ.45 వేలు విలువ కల్గిన ఈ ఇంజెక్షన్‌ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. ప్రజలు ఎవ్వరైనా ఛాతి నొప్పితో బాధపడుచున్న వారిని నొప్పి ప్రారంభం అయిన ఒక గంటలోగా దగ్గరలోని సామజిక ఆరోగ్యకేంద్రం ఏరియా ఆసుపత్రి సర్వజన ఆసుపత్రులకు పంపినట్లు అయితే అక్కడ గుండె జబ్బు నివారించుటకు అవసరమైన ఇ.సి.జి మొదలగు పరీక్షలు చేసి అవసరమైన వారికీ స్టేమి ఇంజక్షన్ వేశారు. డి.పి.ఎం.ఓ డాక్టర్ టి.వాణిశ్రీ మాట్లాడుతూ ఈ శిక్షణ మూడు బ్యాచ్‌లకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఓ.టి డాక్టర్ సువర్ణరాజు, డాక్టర్ జుబే, పి.పి యూనిట్ గిద్దలూరు, డాక్టర్ హకీమ్, డి. శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మద్దతు ధరకు కందులు కొనుగోలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రైతు పండించిన కందులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ మద్దతు ధరగా 7552 చెల్లిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు ధన రాజ్ అన్నారు. మండలంలోని వెంపరాల చక్రాయపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవికి సంబంధించి ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని, అన్నీ రైతు సేవా కేంద్రాలలో ముసాయిదా జాబితా లు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ పొలం ఉన్నవారు ప్రతి ఒక్కరూ రైతు విశిష్ట సంఖ్య ను పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక, గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'బేటి బచావో బేటి పడావో'



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బసినాపల్లి పంచాయతీలోని జిన్నివారిపల్లి గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గాలెమ్మ మాట్లాడు తూ గర్భవతులకు, బాలింతలకు అందుబాటులో ఉన్న చిరు ధాన్యాలు, ఆకుకూరలు వాడటం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. అందరూ ఆరోగ్య ంగా ఉండాలని మెగా కార్యక్రమాలు నిర్వహించారు. బాల్య వివాహాల గురించి ఆడపిల్లల చదువులను గురించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాల గురించి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు నాగమణి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ విజయలక్ష్మి, ఐ.కవిత, సిహెచ్ మేరి, ఎం.రూతమ్మ, డి.కాసింబి, ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## గ్రామాలలో నవోదయం 2.0 అవగాహన ర్యాలీ



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాలలో గ్రామాలలో నాటు సారా తయారీ అమ్మకం నిషేధం అన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ డెంట్ బి.వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గుడికాయ లంక, మైనేని వారిపాలెం పంచాయతీ లో ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రకటించిన నవోదయం 2.ఓ కార్యక్రమం లో భాగంగా రేపల్లె మండలం లో గుడికాయ లంక గ్రామం సి కేటగిరీలో ఉన్నందున నాటు సారా రహిత గ్రామం గా చేయడానికి గ్రామ సచివాలయం లో అవగాహ న సదస్సు ఏర్పాటు చేసి గ్రామం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రేపల్లె ఎక్సైజ్ అండ్ ప్రొహిబి షన్. సీఐ దివాకర్, ఎస్సై..రాజశ్రీ, ఎన్ఫోర్స్మెంట్.సీఐ రామారావు, గుడ్డి.కాయలంక పంచాయతి కార్యదర్శి నాగేశ్వరరావు, గ్రామవీఆర్వో .హరీష్, మహిళా పోలీస్ శ్రావణి, పేరం విష్ణు, గ్రామ పెద్దలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎంఎల్ బాపట్ల డివిజన్ కమిటీ సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పేదల విముక్తి పోరాటానికి నాయకత్వం వహించే నాయకుల్ని హత్య చేయడం విప్లవోద్యమం కు ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదని అఖిలభారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మేకల ప్రసాద్ అన్నారు. మంగళవారం బాపట్ల లోని డ్రైవర్స్ కాలనీలో ఏఐకేఎంఎస్-పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మేకల ప్రసాద్ మాట్లాడుతూ చంద్రన్న పార్టీ వ్యక్తిగత పోకడలతో అదిరింపులకు, బెదిరింపులకు దిగుతున్నారని ఈ పద్ధతి మానుకొని ప్రజా ఉద్యమ నిర్మాణానికి పోటీ పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బాపట్లలో ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీలో ప్రజలు, నాయకత్వం, చంద్రన్న నాయకత్వాన్ని ధిక్కరిస్తే నాదెండ్ల బ్రహ్మయ్యకు పట్టిన గతే ప్రసాద్ కు పడుతుందని కాలనీలో సమావేశాలు జరిపి హెచ్చరించడం పై విప్లవ నీతిని ఉల్లంఘించడం తప్ప మరొకటి కాదన్నారు. చంద్రన్న విప్లవ విధానాలను విడిచిపెట్టి ఆర్థిక నేరాలు, భూ పంచాయతీలు, భూమి కొనుగోలు, హత్యలు తదితర వివాదాల లో దూరి క్యాడర్ ను దూర్చి పార్టీ ప్రతిష్టను ప్రజలు ప్రజాస్వామ్యక వాదులలో వివిధ విప్లవ పార్టీలలో దిగదారుచారని అన్నారు. కనుకనే చంద్రన్న నాయకత్వం లో న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు చంద్రన్నని విడిచి మాతృ సంస్థ అయిన సిపిఐఎంఎల్ న్యూమోక్రసీ పార్టీతో చర్చలు జరిపి ఐక్యమయ్యారని అన్నారు. ఈ అక్కసుతోనే ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీలోని ఒక టీంగా ప్రవేశించి కాలనీ నివాసులతో సమావేశాలు జరిపి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మా ఇంటికి వచ్చి బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ,విప్లవ శ్రేణులు, ఖండించాలని కోరారు. పి ఓ డబ్ల్యు బాపట్ల మండల అధ్యక్షులు కొండా అన్నమ్మా, బాపట్ల డివిజన్ కార్యదర్శి మువ్వల పల్లవి, హాఫీ పివైఎల్ నాయకులు,లక్ష్మి పి ఓ డబ్ల్యు, బీబ్ జాన్, పోలమ్మ, ఫైజూన్ పాల్గొని మాట్లాడారు.

# పచ్చిరొట్ట ద్వారా భూమి సారవంతం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పచ్చిరొట్ట ద్వారా వ్యవసాయ భూమి సారవంతం అవుతుందని ఏ డి ఏ లక్ష్మి అన్నారు. కర్లపాలెం మండలం కర్లపాలెం, బుద్ధాం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు లక్ష్మి పాల్గొని రబీ పంట నమోదుకు సంబంధించి ముసాయిదా జాబితా సామాజికి సామాజిక తనిఖీ కొరకు అన్ని రైతు సేవా కేంద్రాలలో రేపటి నుండి 10 వ తారీఖు వరకూ ఉంచుతున్నారని, రైతులు వారి పంట సమోదు జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే ఈ నెల 17 లోపల గ్రామ వ్యవసాయ సచివాలయాలకు అందజేయాలని, తుది జాబితాను సవరణల తర్వాత ఈ నెల 21 వ తారీఖున రైతుసేవా కేంద్రాలలో ప్రదర్శిస్తారని తెలిపారు. రైతులందరూ గుర్తింప సంఖ్యను సత్వరమే పొందాలని, ప్రస్తుతం సొంత భూమి కలిగి ఉన్న రైతుల నమోదు చేస్తున్నారని, తర్వాత దశలో కౌలు రైతుల నమోదు కూడా జరుగుతుందని తెలియజేసారు. రైతు గుర్తింపు సంఖ్య పొందిన రైతులు మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టబోయే పథకాలను పొందగలరని సూచించారు. రైతు గుర్తింపు సంఖ్య పొందడానికి ఈ నెల ఆఖరు వరకూ గడువు ఉందని రైతులు త్వరపడి రైతు సేవా కేంద్రలతో ఈ సంఖ్యను పొందగలరని సూచించారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఈ నెలలో ఇవ్వబోతుందని దాని కొరకు చిన్న, సన్నకారు రైతులు, పంట నమోదు చేసుకోవాలన్నారు, గత 5 సంవత్సరాలుగా ఎటువంటి వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం ద్వారా సబ్సీడీపై పొందని రైతులకు మొదట ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కునూర్,విస్తారణాధికారి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయి సహాయకులు భ్రమరాంభ, బాజి, రైతులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై పురపాలక కమిషనర్ తనిఖీ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డులలో మంగళవారం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు. సూర్యలంక రహదారిలో పారిశుద్యం విషయమై సిబ్బందితో మాట్లాడి రహదారుల వెంట ఎక్కడ కూడా చెత్త నిల్వలు లేకుండా చూడాలని సూచించారు.వార్డుల నందు డ్రైనేజీ పూడికలు చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగ్గింగ్ ప్రతిరోజు చేయాలనీ చెప్పారు.ప్రధాన రోడ్లపై,వార్డుల నందు పారిశుధ్యం విషయమై సచివాలయ పారిశుధ్య కార్యదర్శ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.తడి చెత్త, పొడి చెత్త హానికర వ్యర్థ్యాలను వేరుచేసి ఇచ్చేలా హెూమ్ కంపోస్టింగ్ తయారీ విధానం దాని వలన కలిగే ప్రయోజనాలను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్లాస్టిక్ నిషేధం పై మాట్లాడుతూ దుకాణదారులు ప్లాస్టిక్ అమ్మకాలు నిలిపివేయాలన్నారు.శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ ప్లాస్టిక్ పై నిత్యం తనిఖీలు చేయాలనీ ఆదేశించారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ ను నిషేదించి గుడ్డ సంచులను ఉపయోగించాలని అన్నారు. జమ్ములపాలెం రోడ్డు లోని మునిసిపల్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన ఆయన అక్కడి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.అనంతరం రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళా పార్కు సుందరీకరణ పనులను పరిశీలించిన ఆయన ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికలు, బాలుర కబడ్డీ జట్టు ఎంపిక





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించిన కబడ్డీ సబ్ జూనియర్ బాలురు, బాలికల జట్టు మంగళవారం ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికైన జట్లు ఈనెల 14,15,16 తేదీలలో కడప జిల్లాలో జరుగు అంతర జిల్లాల కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొంటారని గుంటూరు జిల్లా (కబడ్డీ ) సెక్రెటరీ మంతెన సుబ్బరాజు తెలియజేశారు. బాలికల జట్టు: జె.ప్రవల్లిక, సారిక, కీర్తి, హాసిని, సలోమి, ఆసిఫా, అమూల్య, శ్రావ్య (నరసాయపాలెం) కీర్తన,(పేరలి ) అంజలి,భార్గవి (నిజాం పట్నం ) మౌనిక, దుర్గ, యామిని (ఎంపీపాలెం ) బాలుర జట్టు : ఎస్. హేమంత్, జ. మహిమ రాజు, ఎస్.కె జుబెల్, కె.మణి కంఠ రెడ్డి, శ్రీనివాసులు, ప్రభు, ప్రశాంత్ (మునిసిపల్ హై స్కూల్ బాపట్ల ) సాయి హర్షవర్ధన్ రెడ్డి, నాగ భూషణ్, తేజ, చిన్న అయ్యప్ప, (కర్లపాలెం) సుబ్బారావు, పోల్ రెడ్డి (పేరళి ) ప్రేమ్ చంద్, మణి (ద్రాక్షపల్లి ) కార్యక్రమంలో పీడీలు: కత్తి శ్రీనివాసరావు, ఎన్.కుటుంబరావు, పి. శైలజ డీఎస్సీ కోచ్, లక్ష్మి తిరుపతమ్మ (పి.ఈ.టి ) ఎం.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 214వ నేత్ర దానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో 214వ నేత్రదాన కార్యక్రమం మంగళవారం జరిగింది. పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన కొండపాటూరి సుమతి (75) అనారోగ్యంతో మృతి చెందింది, సీనియర్ రొటేరియన్ విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రోటరీ అవయవదాన డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావు లు నేత్ర దాన ప్రాముఖ్యతను వారి కుమారుడు గంగాధరరావుకి వివరించి వారి సమ్మతితో పెదకాకాని శంకర నేత్రాలయమునకు సమాచారమ ందించారు. ఆ మేరకు డాక్టర్ బిపిన్ బృందం వచ్చి మృతురాలి కార్నియాలను సేకరించి నెత్రాలయమునకు తరలించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మురళీ సుధాకరరావు, చంద్రమౌళి, షేక్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. మరణానం తరం కూడా ఇద్దరికి దృష్టిని ప్రసాదిం చిన మృతురాలు సుమతి ధన్యురాలని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి అధ్యక్షులు వీరయ్య పేర్కొన్నారు.

## ఘనంగా బ్రహ్మానందరెడ్డి జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం బస్ స్టాండ్ సమీపంలో దివంగత మాజీ ఏ ఎం సి చైర్మన్ అట్ల బ్రహ్మానందరెడ్డి 60 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వారి కుటుంబ సభ్యులకు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బన్నారవురి శ్రీనివాసరావు, కేర్ మినిస్ట్రీస్ మోపర్తి జాన్ ,అట్ల కోటిరెడ్డి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,మాజీ కో అప్షన్ సభ్యులు షేక్ బాష ,పెద్దిరెడ్డి,పఠాన్ టైలర్ బాబు అజీమ్ ఖాన్ ఆటల కోటిరెడ్డి రామకృ ష్ణారెడ్డి మర్రి శీను రెడ్డి వెంకటేశ్వర రెడ్డి రాంబాబు రాంబాబు రెడ్డి దండు నాగ రాజు,తిరుమల రెడ్డి, సమరసింహారెడ్డి పాల్గొన్నారు.

## సిసోడియాను కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్ న్యూస్: టిఆర్ సిసోడియ ఐఏఎస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రెవెన్యూ (భూ విపత్తు నిర్వహణ రిజిస్ట్రేషన్ (స్టాంప్స్ శాఖ ఆందధప్రదేశ్ ప్రభుత్వం వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ కలవడం జరిగింది.

## తిరగలదిన్నెలో పోలేరమ్మకు పొంగళ్ళు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మకు మంగళవారం గ్రామస్తులు సాంప్రదాయ బద్ధంగా పోలేర మ్మకు పొంగళ్ళు పెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయ కులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య గ్రామ దేవత పోలేరమ్మ పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఆలయాన్ని శుభ్రపరిచి అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, బొట్ల నాగార్జున, మల్లెబో యిన గురుబ్రహ్మం, గోవిందయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌సిడి సర్వేలో జిల్లాలో అద్దంకి ప్రథమ స్థానం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఎన్‌సిడి 3.0 సర్వేలో బాపట్ల జిల్లాలో అద్దంకి పట్టణంలోని గాజులపాలెం ఆరోగ్య కేంద్రం ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా వైద్యాధికారిని విజయమ్మ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆమె అద్దంకి పట్టణంలోని గాజులపాలెం కాకాని పాలెం ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గాజులపాలెం సెంటర్ నందు ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలకు, ఏఎన్‌ఎం లకు తగు సలహాలు సూచనలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్ సి డి సర్వేలో షుగర్ బీపీ తో పాటు క్యాన్సర్ కు సంబంధించిన అంశాలను నమోదు చేయాలని, ఈ సర్వేలోని అంశాలను నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే తో సరి చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలలను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ జయసింహ, డాక్టర్ హేమ మాధురి, ఎం పి హెచ్ ఈ ఓ అద్దంకి నాగేశ్వరరావు, సూపర్వైజర్ వెంకాయమ్మ, తదితరులు ఉన్నారు.

## అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

### ఆర్టీఐ ప్రచార వేదిక సంఘం అధ్యక్షులు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండల రెవెన్యూ కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న నలాగాటి మల్లికార్జున నాయుడుపై చర్యలు తీసుకోవాలని ఆర్టిఐ ప్రచార వేదిక సంఘం అధ్యక్షులు శ్రీకంఠం నారాయణ చార్యులు అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయ ఆవరణ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం రెవెన్యూలో 654 సర్వే నంబర్లు 60 ఎకరాలు ప్రభుత్వ భూమిని అక్రమంగా తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద ఆన్లైన్ చేసి లక్షలు గడించాడని ఆరోపించారు. 2022వ సంవత్సరం నుంచి యర్రగొండ పాలెం నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 3000 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించినట్లు చెప్పారు. మల్లికార్జున నాయుడు రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా పని చేస్తూ తన తమ్ముడుని అడ్డం పెట్టుకొని ఏ ఖాతా నెంబర్ ఖాళీగా ఉంటుందో చూసుకొని ఆ నెంబర్లలోని భూమిని ఇత రులకు కేటాయిస్తూ విజయవాడ రిజిస్టర్ కార్యాల యంలో కొందరిని లోబరుచుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ లక్షలు గడించారని తెలిపారు. ఆర్.టి.ఐ ద్వారా మండలంలో కావాల్సిన సమాచారాన్ని అడిగితే దానికి ఉన్న గడువు ముగిసినప్పటికీ సమాచారం ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని ఆరోపించారు. తహసిల్దార్ దగ్గరికి వెళ్తే ఇప్పుడే రిపోర్టు రాస్తున్నామని చెప్పటం ఆయన వెళ్ళిన తర్వాత సిబ్బందిని కలిస్తే ఇంకా దానికి సంబంధించిన రికార్డు లేదని చెప్పటం ఆనవాయితీగా మారిందని విమర్శించారు.

# వేసవిలో దాహార్తిని తీర్చేదెవరు?!

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్కపల్లి, సూరేపల్లి, జగన్నాధపురం, మేకలవారి పల్లి గ్రామాలలో వేసవి ఆరంభం లోనే నీటి ఏద్దడి మొదలైనది ఆయా గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా చూపుడికే కొళాయిలు దర్శనం ఇస్తున్నాయి విషయానికి వస్తే సూరేపల్లి గ్రామం లో జలజీవన్ మిషన్ ద్వారా కొళాయిలు వేశారు కానీ నీరు వదిలిన పాపాన పోలేదు అందరికి మెయిన్ బజారు లో ఉన్న మోటార్ వద్దకు వచ్చి పట్టుకునే పరిస్థితి నెలకొన్నది ఆ మోటార్ నుండి ట్యాంక్ లకు కనెక్షన్ ఇచ్చే అధికారే కరువైయారు సురేపల్లి గ్రామంలో నీటి ట్యాంక్‌లు నిరూపయోగంగా ఉన్నాయి నీటి సమస్య కూడా ఉన్నది ఉన్న నీటి బోర్లను ట్యాంక్‌లకు కనెక్షన్ ఇస్తే కొంతమేరా నీటి సమస్య తోలుగుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. జగన్నాధపురం గ్రామంలో ఎస్‌సి కాలనిలో ఒక మోటార్ కాలిపోయి ఏడు నెలలు కాగా, ఇంకో బోరు మోటార్ కాలిపోయి వారం అవడంతో ప్రత్యాన్యాంగా ఉన్న బోరు మోటార్ కాలిపోవడంతో అదే కాలనిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నుండి వారం రోజులుగా మోసుకుంటున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా సమస్య తీర్చలేదని వాపోతున్నారు, అంగన్వాడీ స్కూల్ వద్ద ఉన్న బోరు మోటార్ బిగిస్తే కాలనీ మొత్తం వస్తాయని ఎస్సి కాలనీ వాసులు కోరుతున్నారు, మేకలవారి పల్లి గ్రామంలో గల బిసి కాలనీ వాసులకు నెల నుండి





నీరు లేక ఇబ్బంది పడుతున్నారు పశువులకు నీరు లేక మోసుకోవాలన్నా చాలిచాలని నీరు వస్తుండడంతో ఇబ్బంది ఉందని జలజీవన్ ద్వారా పేరుకే ఇంటీంటికి కొళాయిలు ఇచ్చారు కానీ నీరు వచ్చిన దాకలాలు లేవని బీసీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన బోరు వేసి నీటి ఏద్దడిని అరికట్టాలని అధికారులను వేడుకుంటున్నారు బోరు ఏర్పాటు లోపు ట్యాంకర్ లను ఏర్పాటు చేయాలనీ కాలనీ ప్రజలు కోరుతున్నారు, లక్ష్మక్కపల్లి గ్రామంలో సాగర్ నీరు వస్తున్నాయని ప్రభుత్వం లిస్ట్‌లో మాత్రమే అని సాగర్ వాటర్ ఒక్కరోజు కూడా గ్రామానికి నీరు వచ్చిన దాకలాలు లేవని అన్నారు. లక్ష్మక్కపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీలో నీటి సమస్య ఉందని ట్యాంక్‌లో పాచి, పేకాట ముక్కలతో దర్శనం ఇస్తుందని ట్యాంక్‌కి నీరు వచ్చేల చేసి ట్యాంక్‌లో నీరు వస్తే ట్యాంక్ నుండి నేరుగా కొళాయిలకు నీరు వస్తాయని అసలే వేసవి కాలం మొదలు అయ్యిందని నీటి సమస్య తలేత్త కుండా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరారు. ఎన్ని సార్లు పంచాయితీ కార్యదర్శి కి చెప్పిన చిన్న చిన్న సమస్యలు మీరే చూసుకోవాలని అంటున్నారని తెలిపారు. ఎంపీడివో దృష్టికి తీసుకెళ్తే అసలు నేను చెయ్యను అని అంటున్నారని ఎస్‌సి కాలనీ ప్రజలు తెలిపారు, లక్ష్మక్క పల్లి బీసీ కాలనీలో నీరు రాక ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోయారు. లక్ష్మక్కపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల వెనుక పంచాయితీ బోరు పైపు లీకు అయ్యి నీటి కుంటను తలపిస్తుందని ప్రజలు తెలిపారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

# దళితులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి: కరువది

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దళితులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని ఎస్ డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో డిహెచ్‌పిఎస్ జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ దళిత అధికారులను రాష్ట్ర ప్రభుత్వం సునాయాసంగా సస్పెండ్ చేయడం వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణ మైపోయిందన్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన ఆలోచనలు ఆశయాలకు భిన్నంగా జరుగుచున్నాయ్యన్నారు.1950 సంవత్సరం నుండి అమల్కైన రాజ్యాంగంలోని రిజర్వేషన్లను 1970 వరకు అమలు కాలేదు ఎస్సీల లోని పేదలు 90 శాతం మంది అతి పేదలు గానే ఉన్నారన్నారు.రిజర్వేషన్లు ఎస్సీ కులాలకు 15 శాతం కేటాయించిన అమలులో మాత్రం 8 శాతానికి మించి అమలు అవటం లేదు,స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన దళిత గిరిజనులకు న్యాయం జరగడం లేదన్నారు.ఎస్సీ సప్లైను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాలలో జిల్లా కమిటీలు ఏర్పడి తగు విధంగా కార్యక్రమాలు జరుగుచున్న గతంలో ఎస్సీ సప్లైను అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక




ప్రాంతాలలో ఉద్యమాలు చేసి పల్లెల్లో రోడ్లు,త్రాగునీరు,కమ్యూనిటీ హాల్స్ నిర్మించు కోగలిగామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను అగ్రకులాల వారు ప్రభుత్వ పెద్దలు నీరుగారు స్తున్నరన్నారు. దళితులకు అన్యాయం జరిగితే పోలీసు లు కేసులు కూడా కట్టటం లేదు,సరియిన న్యాయం జరగడం లేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ దళితులు సంఘటితంగా లేకుండా వాళ్లలో వాళ్లు అనేక సంఘాలు పెట్టుకుని విడివిడిగా ఉంటూ ఐకమత్యం లేకుండా ఉంటున్నారన్నారు. అందువల్లనే అగ్రవర్ణాలు ఎస్సీలను కలవనీయకుండా విడదీస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు జడ్జిలు కూడా దళిత వర్గాలకు న్యాయం జరిగించే పరిస్థితులు లేకుండా ఉంటున్నాయి అన్నారు.దళితులకు ఉన్న చట్టాలను నీరుగార్చే పనిలో ఉంటున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం భారతదేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ,ఎస్టీలు పై అనేక దాడులు జరుగుతున్నాయి అన్నారు.దళిత వర్గాలపై జరిగే ప్రతి దాడి పెత్తందార్లు పెట్టుబడిదారుల ఆధ్వర్యంలో జరుగుతున్నయన్నారు.ఎస్సీలకు లోన్లు ఇచ్చే పథకాలను అమలు చేయకుండా అగ్రవర్ణా కులాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఎస్సీ కులాలను దూరం చేస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. 9 మందితో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. అధ్యక్షులుగా దుడ్డు జోసెఫ్,ఉప అధ్యక్షులుగా మల్లెల ఏసోబు, ప్రధాన కార్యదర్శిగా పులిపాటి వీరయ్య,సహాయ కార్యదర్శిగా గుమ్మడి ప్రేమ్ కుమార్,కోశాధికారిగా కంచర్ల ఏసు రత్నం,కార్యవర్గ కార్యవర్గ సభ్యులుగా పులిపాటి గౌరీ శంకర్, మిగిలిన వారిని ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు.ఈ కార్యక్రమలో ఎఐటీయుసీ జిల్లా కార్యదర్శి బత్తుల సామ్యేల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్, డిహెచ్‌పిఎస్ నాయకులు చిరమల ప్రకాష్ బాబు, తేళ్ళ శ్రీనివాసరావు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లకు అనారోగ్యం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్నెస్ సెంటర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నిక్. భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో నివసిస్తున్న బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యశాల అవసరమైతే జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు (రిఫర్) పంపించి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలి ఎంపిక చేసిన ఆరోగ్య సంరక్షణ నుండి అన్ని వయసుల వారికి నివారణ, ప్రోత్సాహక, నివారణ పునరావాస ఉపశమన సంరక్షణ వంటి మరింత సమగ్రమైన సేవల శ్రేణిని అందించడం.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేది నివారణ, ప్రమోటివ్, క్యూరేటివ్, పునరావాస పాలియేటివ్ కేర్‌లలో విస్తృతమైన సేవలను అందించడానికి ఆరోగ్య సంరక్షణకు ఎంపిక చేసిన విధానం నుండి వెళ్ళే ప్రయత్నం. ఇది ఒకదానికొకటి పరిపూరకరమైన రెండు భాగాలను కలిగి ఉంటుంది.బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండల కేంద్రము లోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనే ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్? ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు పూర్తిగా పడకేశాయి వైద్య సేవలు అస్తవ్యస్తంగా మారాయి.వైద్య ఆరోగ్య శాఖలో వైద్యు లు అధికారులు నిర్లక్ష్యం అలసత్వం పేదల కోసం ప్రభుత్వం ద్వారా వచ్చిన మందులు నేల పాలు అవుతున్నాయి.గ్రామాలు అంటే పేదరికం తో నిత్యం కష్టపడి జీవనం సాగించే కార్యాచరణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లు పేదలకు వైద్య పరంగా ఉంటాయి అని ప్రచారం చేస్తున్న సంబంధిత శాఖ కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగు కోసం పేదలకు వాడే సేలైన్లు నార్మల్ సెలైన్ (ఎన్‌ఎస్) రి రింగర్స్ లాక్కటేట్ ( ఆర్ఎల్) డెక్కట్లో సెలైన్ (డిఎన్ఎస్ 5.%.) బెటాడిన్ సొల్యుషాన్ ఎండకు ఎండుతూ మంచులోతడుస్తూ నేల పాలు





అవుతున్న ఆరోగ్యశాఖలో అనారోగ్య దుస్థితి.

**ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు పర్యవేక్షణ లోపమా?**

ఈ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్వైజర్లు,ఏఎన్‌ఎంలు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ లు విధుల్లో ఎవరికి వారే యమునా తీరే అన్న చందనంగా వ్యవహరిస్తున్నారు పేరుకే ప్రభుత్వ ఉద్యోగులు అంటూ ప్రజలువిమర్శలు చేస్తున్నారు పిట్టలవాని పాలెం గ్రామంలో దీనికి కారకులు అయిన అధికారులు ఇతర సిబ్బందిపై పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అని గ్రామస్తులు మండల ప్రజలు పలువురు కోరుతున్నారు.